# గాలిపటం

గౌరయ్య గాలిపటం
ఎగర వేశాడు
పక్కనే పొంచుండి
కుక్క చూస్తోంది.
.... ... ...
రుంయ్! రుంయ్!
ఎగురూ! ఎగురూ!
బర్ర్... బర్ర్...
దారం వదులూ!
"నేనుకూడా
ఎగరేస్తాను"
అన్నాది కుక్క.
దారంపు కొనను
కఱచి పట్టింది.
"టప్"
తెగిపోయె దారము!
ఎగిరిపోయెను పటము!
ఎగిరెగిరి
ఎగిరెగిరి
చాకిరేవు దరిని
'షర్టు'పై వాలింది.
చాకి సత్తెమ్మ
తత్తరిల్లింది!



# ★ నా భాష ★

A డారిలో B డారులు C ఖరములమీాద వర్తకం చేసె D వారు. E ంట్లోనే మాతమ్ముడు F దాకా ఇంగ్లీషుఅక్షరాలు నేర్చుకున్నాడు. జంతువులలోకల్లా ఎత్తైనది Gరాఫీ. ఇంగ్లీషులో 8 వ అక్షరం H. I తే నాపేరేమి? Jరమువస్తే చిన్నపిల్లలు K వ్వుమని ఏడుస్తారు కాదూ? 7 తల్లకిందుచేస్తే L వస్తుంది. మీా వూరిలో M యూజిమెంటు పార్కులు ఉన్నాయా? N ను మూడు గీతలతో గీయవచ్చును. ఎడారిలో O యాశిస్సు లుండును. P ల్లలకు బలము ఇచ్చునది పాలు. నారింజ పండును ఇంగ్లీషులో R రెంజి అందురు. నీ వ S ఎంత? నీకు Tక్కులు U క్తులు బాగా వచ్చునా? దసరాకి Vల్లంబు కొనుక్కున్నావా? ఎమ్‌ను తలక్రిందుచేస్తే W అవుతుంది. నేను మదరాసునుంచి X ప్రెస్‌లో వచ్చాను. నవరత్నములలో Y డూర్యం ఒకటి. Z ను తలక్రిందుచేస్తే జట్టీ వస్తుందట.

రచన : కలవగుంట వెంకట రాధాకృష్ణ (మచిలీపట్నం)

# పోలికలు




నమస్తే ఎలుకాజీ!

# ★ గుడ్ బై! ★

A మండోయ్

B మల చంద్రగారూ !!

C వ రాత్రికి గు

D కి వెళ్తారేమో,

E నపమూకుడొకటి

F ఎస్ అనుకోకండీ

G తాలా.స్తే...

H హాచ్చి-అబ్బాపడిశం !

తేనేం? కాని

J బు ఒట్టిది. ఊర

K - షికారుగా-మన

LMN కనబడతాడని

OP క తెచ్చుక వెళ్తున్నా.

QRS కూఢాలేదుగా !

T నీళ్లకే

U క్తికాదుసుమండీ

V సనక్రకే

W గాడినీ

X గాడినీ అడిగిస్తే

Y నం లేదు.

Z గుడ్ బై!

రచన : నాగవోలు వెంకట అప్పారావు.

# పోలికలు



ఉల్లిపాయల దొరసాని

వస్తాననా?" ఓబులూ! మేమంతా సాయంచేసి అయిదునిముషాలలో నీపనిముగించేస్తాము."

"ఇంక నేనల్లరిపెట్టను మాలక్ష్మి. మీరంతాకలిసి పని చేసుకుంటుంటే మీ సావాసాన్ని మెచ్చుకుంటూ నే నాలోచించుకున్నానే. మనస్సులో యేదో 'నువ్వు చెడ్డపిల్లవాడివి, నువ్వు మారాలిమారాలి' అన్నట్లున్నదే! అన్నాడు. ఓబులు

"అదే ఆకాశవాణోయి. ఓబులు మారాడోయి. సాయం చేద్దా పట్టండి!" అన్నది మాలక్ష్మి.

పంతులు తిరిగొచ్చేసరికి కంద పనులూ అయిపోయాయి. ఆర్గా అందరూ సరదాగా సర్కసుకి వెళ్లారు.



తాతా [illegible]కే మధురం - ఊ - ఊ - ఊ - ఊ

స్తారు. అవి పుచ్చుకుంటే పుణ్యం వస్తుందని అందరూ తాగుతారు.

కాశీనగరం చాలా అందంగా వుంటుంది. ఊరినిండా దేవాలయాలే! ఏ వీధిలో కెళ్ళినా గంటలు మోగుతూంటాయి. చాలా ఎత్తైన మేడలు, అంగళ్ళు, బజార్లు వున్నాయి. కాశీలో పట్టుతో మంచిమంచి చీరలు నేస్తారు. అలాంటి చీరలు మన దేశంలో ఎవ్వరు నెయ్యలేరు. అవి చాలా ఖరీదు. చాలా అందంగా వుంటాయి. చాలామంది కొంటూ రా చీరల్ని. మీఅమ్మ పెట్టెలో దాచుకొనుంటుంది. పెట్టె తీసిచూడు ఆచీరెంత బాగుంటుందో!

ఈ నగరానికి కాశీ రాజున్నాడు. గంగానదిఒడ్డున 'రాంనగర్' అనే చోట మేడలో వుంటాడు.

చూశావా, కాశీ ఎంతగొప్ప నగరమో! ఎక్కడికెళ్ళి గంగానదిలో స్నానముచేసి, [illegible] పూజించి రావాలి. మీరందరూ తప్పక వెళ్ళండి. మరచిపోరు గదా!

## ★ పోలికలు ★



నర — సింహం

కడం, తర్వాత అందరూ స్వర్గానికి చేరడం దేవతలు కనిపెట్టి కంగారు పడ్డారు. స్వర్గమంతా జనంతో నిండిపోవడం చేత ఉక్కిరి బిక్కిరై పోయింది. దేవతలకది ఇష్టం లేక, వెంటనే బయలుదేరి త్రిమూర్తుల దగ్గరకి, వెళ్ళి మొరపెట్టుకున్నారు. బ్రహ్మ విష్ణు మహేశ్వరులు దీర్ఘంగా మానవులందరూ ఉల్లిపాయి తినేందుకు వీలుకలగనివ్వకుండా ఒక మోస్తరైన వాసన ఏర్పరచి ఉల్లిపాయి సృష్టించేప్పుడు ఎవరెవరు తినాలో మొదలైన నిషేధాలను ఏర్పరచారు. దాంతో మనుష్యుల్లో వర్ణాశ్రమధర్మాలు ఏర్పడడం బ్రాహ్మణులు ఉల్లి తినడం మానడం ఏర్పడింది. (అంటే ఇప్పుడందరు లొట్టలేస్తూ ఉల్లిపాయి తింటున్నారు లెండి!) ఆ విధంగా స్వర్గద్వారం తలుపులు మనుష్యులకు మూయబడ్డాయి. ఉల్లివాసన రుచించని వారు ఉల్లిపాయి తినడం మానేశారు.

బాగుందా ఉల్లి పురాణం!

★ పోలికలు ★



పాంకోడులాంటి మొహం వీడూనూ !

# ★ నమస్తే! ★



బాలలూ !

మీకు ఇష్టమైన పేరు ఈ బాలకు పెట్టండి. ఆ పేరుతో పిలవండి. పిలుస్తే "నమస్తే" అంటుంది.

వ. పా.



నా నా

## శ్రీవడ్డాదిపాపయ్యగారు

మన 'బాల' లో అట్టమీద బొమ్మ వీరే రాశారు. వీరు రాసే బొమ్మలమీద వ. ప అనిగాని 'నా నా' అనిగాని వుంటుంది వీరికి మన 'బాల' అంటే ఎంతో ఇష్టం మొన్న మొన్నటివరకూ వీరూ ఒక బాలే! మొన్ననే వీరికి ఒక చిట్టిబాల కలిగింది. వీరికీ వీరి 'బాల' కూ మా జేజేలు.

★  ★

అనకాపల్లి బాలకాంగ్రెసు వర్గం



# పుట్టిన రోజు

రచన: సాంబశివరావు శాస్త్రి

పుట్టినరోజూ పండుగనాడూ
చుట్టాలొచ్చారు
కాజాలడ్డూ తాజాగారెలు
తెచ్చీపెట్టారు
ఇరుగూ పొరుగూ పిల్లాపెద్దా
యింటికివచ్చారు
చిందులుతొక్కే చిట్టీబాలకి
జేజేలన్నారు!
అమ్మలక్కలంతా కలసీ
హారతులిచ్చారు
బాలాబాలికలంతా కూడీ
బంతూలాడారు
పాలూ పళ్లూ పాయస మంతా
పంచీపెట్టారు,
ముచ్చట గొలిపే ముద్దులబాలకి
జేజేలన్నారు !!






తండ్రి :_ఏమిరా! బొమ్మలు కొంటానన్నావు. కొనవేమీ?

కొడుకు :_నాకీబొమ్మలు ఒద్దునాన్నా?

తండ్రి :_ఏమీ?

కొడుకు :_బొమ్మలు బాగున్నాయికాని ఆ అమ్మే వాడిని
చూస్తే భయంవేస్తోంది నాన్నా!

తండ్రి :_ఫరవాలేదు. వాడూ మనవాడే. మంచివాడే.

కొడుకు :_అబ్బ! నాకు మూడురంగుల జెండా కావాలి
పద అది కొందుగాని.

# గాండిద కథ


ఏరా! ఎందుకురా అలా నవ్వుతున్నావ్?
మీరు నిన్న చెప్పిన గాడిద కథ జ్ఞాపకం వచ్చింది సార్! హా! హా...
అయితే అది నువ్వింకా మరచిపోలేదన్న మాట!
అవునండి! ఎప్పుడు గాడిదను చూసినా మీరు జ్ఞాపకం వస్తున్నారండి!
అలాగటూ!
కాదండీ! ఎప్పుడు మిమ్మల్ని చూసినా గాడిద జ్ఞాపకం వస్తోందండి!
బాపు



బాలల్లారా!

ఈ పైబొమ్మలో ఒకమాయ రాక్షసుడు ఒక—— ——రూపంలో వున్నాడు. ఆ—— ——యొక్క—— —— —— ——వాని కళ్లు! ఆ—— ——యొక్క —— —— ——వాని నోరు! ఆ నోరు తెరచుకొని అందులోనికి ఎవరైనా అల్లరి పిల్లలు జొరబడితే అమాంతంగా నోరు మూసివేసి మింగేయాలని చూస్తున్నాడు.

ఈ సంగతి తెలియక, పాపం ఇద్దరుపిల్లలు ఆ—— ——ని చూచి లోపలికి వెళ్ళాలని పరుగెత్తారు. అది వాళ్ళ అమ్మచూచి, పిల్లలిద్దరూ ఆ రాక్షసుడి నోటిలోనికి దూరకుండా, వాళ్లు మరి పరుగెత్తలేకుండా ఉండేటట్లు వాళ్లని రెండు—— ——గా మార్చేసింది.

గీతలున్న చోట్ల ఏమి అక్షరాలు వుండాలో బొమ్మచూచి పూర్తి చేయగలరా? జవాబు ఈ సంచికలోనే వుంది. వెతకండి.

—నానా—

**తెలుసా**

చిన్నపిల్లల చదువుకి అమెరికాలో ఒక్కొక్క పిల్లకి రూ 16-4-0 ఖర్చు చేస్తారు. ఇంగ్లాండులో 9 రూ|| చొప్పున ఖర్చుచేస్తారు-కాని మన ఇండియాలో ఒక్కొకపిల్లకి రెండణాల చొప్పున ఖర్చుచేస్తారు! చూశారా ఎంత తేడావో! సంపాదన: బళ్ల పుల్లపరాజు(పెద్దాపురం)

# ఈ బొమ్మలు పూర్తిచేయి

బాలా !

ఈ గళ్ళ బొమ్మ చూడు :

★




★

రెండు గదులలో రెండు ముఖాలు రాసి వున్నాయి. మిగిలిన ఖాళీ గదులలో అటువంటి ముఖాలే పూర్తి చేయగలవా? పూర్తిచేసిన తరువాత మాకు పంపనక్కరలేదు.




# విచిత్రం!

ఈ అబ్బాయి ఏదో చిత్రం చూస్తున్నాడు. ఏమిటి చెప్మా?

అబ్బాయి తల పైకెత్తేడు. ఆ విచిత్రం ఏదో ఆకాశం మీదవుండి వుండాలి.

అబ్బాయి తల ఇంకాపైకి ఎత్తి చూస్తున్నాడు. ఏదీ?... నాకింకా ఆ చిత్రం కనిపించ లేదే?

ఓహో! ఇదా సంగతి! తుమ్మువచ్చి తలపైకి ఎత్తేడా! ఏమిటో అనుకున్నాను!

★



# బాలల 'బాల'

బాలా!

ఈ బాలలు చూశావా ఎలాగు ఆడుకుంటున్నారో! ఒక చిట్టిబాల చక్రం పట్టుకుంది. ఇంకో పొట్టిబాల పిట్టతో ఆడుకుంటోంది. మరో చిన్నబాల పుస్తకం చదువుతోంది. ఇంకో గానుబాల మొగ్గ వేస్తోంది. అందరు బాలలు కలిసి ఒక బాల గా తయారయారు. ఎలాగో చెప్పు. వాళ్ళకి బాల అంటే ఎంత యిష్టమో!


మీ బిడ్డ లివర్ అండ్ స్ప్లీను వ్యాధిచే

బాధపడుచున్న యెడల వెంటనే

పాత్రుడుగారి

## బాలసంజీవిని

యీయండి

ఇతర మందులన్నిటికన్న ఇది ప్రశస్తమని మీకే తెలియగలదు.

వివరములకు:

డా॥ పిల్లా పాపయ్యా పాత్రుడు & బ్రదరు,

11 దక్షిణమాడావీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణం బ్రాంచి:
నెం. 7, సారంగపాణి కోవిల్
తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి:
నెం. 15, పుగళైపిళ్ళే వీధి,
తెప్పకోలం

# అగ్గిపుల్లల గారడీ



బాలా !

పొడుగైన అగ్గిపుల్లలను ఈ బొమ్మలోలాగ పేర్చి, అడ్డముగా వున్న రెండుపుల్లలనుపట్టుకొని ఎత్తినచో అవిపడిపోవు! ఏదీ చెయ్యి.

# పోలికలు



సువర్ణ రేఖ     సువర్ణముఖి

తల్చుకునే సరికి అందరికి ఏడు పొచ్చింది. కళ్ళలోనుంచి నీరు కారుతూంది. అందరూ ప్రకాశాన్ని చూస్తున్నారు భయంతో. ప్రకాశం గూడ వాళ్లందర్నీ చూచాడు కొద్దిసేపు. వాడికూడా ఏడు పొచ్చింది. కళ్ళలోంచి నీళ్ళు కారాయి. వెంకట్రావు దగ్గరి కెళ్ళి "ఏడవద్దురా. మిమ్మల్ని పంచెయ్యనులే. అందరం సమానంగానే పంచుకుందాం" అని ఓదార్చాడు. అందరితో అదేమాట చెప్పాడు. అందరూ ఏడుపు మానేశారు. పళ్లన్నీ నేలమీద పోసి అందరు సమానంగా పంచుకున్నారు. బలే సంతోషపడ్డారందరు. ప్రకాశం ఓడిపోయ్యాడు చివరకు. అప్పుడప్పుడే చీకటిపడుతోంది. మామిడిపళ్ళు తింటూ, ఆడుతూ, పాడుతూ, కేకలేసుకుంటూ యింటికి కెళ్ళారందరూ.

# జాగ్రఫీ క్లాసు



# బాలలు వేసిన బొమ్మలు

అంకెలతో—





ఈపై రెండుబొమ్మలూ పంపినవారు: ఏ. భవన్నారాయణ (బెజవాడ)



ఈ బొమ్మ బాలచిత్రకారుడు "బాపూ" రచన.

**బాల**: ముఖ్యంగా ఇది చదవండి.

"బాల" ఆఫీసు పెద్దఇంటికి మారింది. అంచేత మీరు ఇక ముందు రాసేఉత్తరాలన్నీ—

"బాల" నెం 1, లజ్, మైలాపూర్, మద్రాసు 4

అనిరాయాలి.

మేనేజరు.

## కొంగ జపం





**ఉచితము !** **ఉచితము !!**

(ఆర్యవైశ్యుల చరిత్ర - శ్రీనివాస కన్యకాపరమేశ్వరీ చరిత్ర

**1. వాసవీ కన్యక :** ఈ గ్రంథములో అందమైన కన్యకా పరమేశ్వరీ త్రివర్ణ చిత్రపటము, వచనకావ్యము (సంపూర్ణ చరిత్ర,) ముద్దులాలుకు పద్యకావ్యము, 102 గోత్రముల చరిత్రలు, విమర్శనాభాగములు గొప్పగా శోధించి వ్రాయబడినవి.

**2. వాసవీ విజయము** (రసవత్తరమైన నాటకము)
ముఖ్యముగా ప్రతివైశ్యుని ఇంటవుండవలసిన గ్రంథరాజము.
రూ 5లు గాని (విరాళముగా) అంతకుపైనగాని పంపినవారికి పైన వివరింపబడిన రెండు గ్రంథములు పంపించెదము.

రచన : శ్రీ విద్వాన్ గట్టె సత్యనారాయణ గుప్త.

వివరములకు : గునుపాటి రాధాకృష్ణయ్య
కార్యదర్శి, వాసవీ కన్యకాప్రచురణ కమిటీ
శిఖరంవారి వీధి, నెల్లూరు అని వ్రాయండి.



# రేడియో

## పిల్లల తెలుగు ప్రోగ్రాముల వివరాలు

[211 మీటర్లు, 31.36 మీటర్లమీదా వినవచ్చు]

[ప్రతి ఆదివారం మధ్యాహ్నం 2-15 నుంచి 3 వరకు]

---

### సెప్టెంబరు

**7-వ తేదీ ఆదివారం:**

రారె చిన్నిపిల్లలార; చిటపట చినుకులు - పాట; కాగితపు పడవ - నాటిక; పుట్టినరోజులు; "ఊ" అంటే ఉలుకు; మీకథలు - కబుర్లు; చిక్కుప్రశ్న; పోదామా.

**14-వ తేదీ ఆదివారం:**

రారె చిన్నిపిల్లలార; ఆడుతోంది నెమలి - పాట; శివాజీ - భవాని - నాటిక; పుట్టినరోజులు; బండరాయి - నాటిక; మీకథలు, పాటలు; చిక్కుప్రశ్న; పోదామా.

**21-వ తేదీ ఆదివారం**

రారె చిన్నిపిల్లలార; కొక్కొరోకో - నాటిక; పుట్టినరోజులు; పొట్టిబావ ఉత్తరము; చిక్కుప్రశ్న; మీకథలు, పాటలు; పోదామా.

**28-వ తేదీ ఆదివారం**

రారె చిన్నిపిల్లలార; విమోచనము - నాటిక; పుట్టినరోజులు; ఝూన్సీ లక్ష్మీబాయి పాటకథ; మీకథలు, పాటలు; చిక్కుప్రశ్న; తాతయ్యకథ; పోదామా.

---

Edited and Published by N. Raghava Rao, 20, Sundareswar St., Mylapore, Madras 4. Printed by Dr. S. Seshagiri Rao at the Lodhra Press, Kesari Kuteeram Ltd., 15, Westcott Road, Royapettah, Madras-14.

## ఓ కక్కీ!

తామర చెరువూ ఎండింది
ఊళ్లో కరువూ నిండింది
సన్న నిబియ్యం మరచేను
చాయాపప్పుకు వెరచేను
చిక్కనిపాలని ఇయ్యారు
కమ్మని నెయ్యిని వెయ్యారు
చక్కెర బెల్లం హుళిక్కి
ఎన్నాళ్లీ చిక్కు ఓ కక్కీ!

రచన: శ్రీ గౌరీశ్
(ఆరవఫారము, సావార్నేర్)

## కొండ సామెతలు

కొండ మింగు వానికి
గోపురములు అడ్డమా?
కొండంత దూదికి
కొండంత నిప్పు కావలెనా?
కొండంత దేవుని కొండంత
పత్రితో పూజింపరు.
కొండను తవ్వి ఎలుకను
పట్టినట్టు.

సంపాదన: సి. రాజామణిబాయి
(బద్వేల్)

## మీ నీడనే



# లటుకు ! చిటుకు.



అనగా అనగా డాబులపట్నం అనే చిన్న పల్లెటూరువుంది. అందులో 'లటుకు' 'చిటుకు' అనే ఇద్దరు అబ్బాయిలున్నారు. తెలివి తేటల్లో వాళ్లిద్దరూ ఒకర్నొకరు మించి పోతూవుంటారు. వాళ్లిద్దరూ మాట్లాడుకొంటూంటే బలే తమాషాగా వుంటుంది. ఒకనాడు ఇద్దరూ ఇలాగ అనుకుంటున్నారు.

లటుకు:- "ఒరేయ్! మామామయ్య కాలువిరిగిపోతే 5,000 రూపాయలు ఖర్చుపెట్టి రబ్బరుకాలు తెప్పించి తగిలించుకున్నాడు గదా, అచ్చు కాలు కాలేనురా! పోల్చుకోలేం!"

చిటుకు:- "దానికేంగాని, మా బావ తలకాయ ఎక్కడో మరచిపోయి మరి దొరకకపోతే, 15,000 రూపాయలిచ్చి రబ్బరుబుర్ర ఒకటి కొనుక్కొని అతికించుకున్నాడుగదా, అచ్చంగా బుర్ర బుర్రేనురా! ఎవ్వరూ పోల్చలేరు."

[లటుకు-చిటుకు "ముచ్చట్లు" ఒచ్చేసంచికలోకూడా చదవండి]



పెంకితనము లేదు పెడసరియును గాదు
కుచ్చితములుం మచ్చుకోరకు లేవు
అన్నలక్కలనిన ఆప్యాయముగ జూచు
అధికరూపశీల ఆంధ్రబాల !

రచన : కవికుమార్ కోలా సన్యాశిరావు (సాలూరు)




◆ ◆ ◆ రచన: "ఆరుద్ర" ◆ ◆ ◆

చీమల బంట్రోతు మీట నొక్కగానే గోడ తెరచుకొంది. సీతా, బంట్రోతూ అందులోకి వెళ్ళేరు.

ఆగదిలోకి అడుగు పెట్టగానే సీతకి ఎక్కడిలేని సత్తువ వచ్చింది. ఆమె తనకళ్ళు అంత సేపూ మూసుకొని అప్పుడే విప్పినట్టు అనుకొంది. గదినిండా గమ్మత్తయిన వెలుతురుంది.

సీత చాలా హుషారుగాలోపలికి వెళ్ళింది. గది నిండా ఎన్నోపుస్తకాలు ఉన్నాయి. దూలాలను తాకుతున్న బీరువాలలో లెక్కలేనన్ని పుస్తకాలు తళతళా మెరుస్తున్నాయి. సీత గదినంతా కలయచూసింది.

గదిమధ్యన చాలా పెద్ద బల్ల ఉంది. దానిచుట్టూ చీమల మేష్టర్లు కూర్చొని పుస్తకాలు చదువుతున్నారు. వాళ్ళంతా ఎంతో చదువుకొన్న పెద్దలలాగ సీతకి అగుపడ్డారు. వాళ్ళముఖాలమీద తెలివితేటలు సీతకి కనబడ్డాయి. సీత లోపలకి వచ్చి నిల్చుంది. చీమల బంట్రోతు తన మొలనున్న బాకా తీసి ఊదేడు. ఆలిండియా రేడియో తెలుగు వార్తల ముందు వాయిస్తారే—అలాంటి సంగీతాన్ని చీమల బంట్రోతు ఊదేడు.

ఈ తంతు అయిపోగానే జానీ వచ్చి సీతని పెద్ద పండితుడి దగ్గరకి

తీసుకొని వెళ్ళింది. పెద్ద పండితుడు లేచి సీతతో షేక్‌హేండు చేశాడు. జానీ సీతతో ఇలా అంది. "శ్రీమతి సీతాదేవిగారూ, ఈయన చీమలరాజ్యపు చదువుల పెద్ద. ఈయనే మాచీమల బడులలో ఎలాంటిపాఠాలు చెప్పాలో నిర్ణయిస్తారు. ఈయనకి అన్నిరకాల జీవుల భాషలూవచ్చు"

అప్పుడు పెద్దపండితుడు సీతని తన పక్కనున్న కుర్చీలో కూర్చోపెట్టి చాలా పెద్దఉపన్యాసం ఇచ్చేడు. అతడుఎన్నో భాషలమాటలను వాడి చాలాసేపు మాట్లాడేడు: "మన చీమలరాజ్యం బాగాఉండాలంటే మనకుమనుష్యుల సహాయం ఉండాలి. మనుష్యులు మనకన్నా తెలివితేటలు కలవారనికాదు. వాళ్ళకి బలంఉంది. ఆ బలంతో తక్కువ జంతువులను కారణంలేకుండా చంపేస్తారు. జంతువులనేకాకుండా వాళ్ళలో వాళ్ళనే చంపేసుకుంటారు. మన 34 నెంబరు చీమగారు మనుష్యుల గురించి చాలా కనిపెట్టారు. ఆయన రెండేళ్ళకిందట కనిపెట్టిన విషయం మన ప్రెసిడెంటుగారికి మనమంతా తెలియచేసేము. ప్రెసిడెంటుగారు అందుకే మనుష్యుల ప్రతినిధిని మన రాజ్యానికి తీసుకురావాలని చెప్పేరు. కాబట్టి శ్రీమతి సీతాదేవిగారు రాయబారిగా వచ్చేరు. ఆమెకి మనస్వాగతం."

పెద్ద పండితుడు ఇంకాచాలా మాట్లాడి సీతకి తక్కువ పండితులలో ఒకొక్కడినీ చూపెడుతూ వాళ్ళని గురించి చెప్పేడు. వాళ్ళలో ఆడవాళ్ళు కూడా ఉన్నారు.

పరిచయం చెయ్యడం అయిపోయాక సీతని మాట్లాడమని పెద్ద పండితుడు కోరేడు. సీతకిభయం వేసింది. ఇంత చదువుకొన్న పెద్దలముందు తను ఏమిటి మాట్లాడగలదు? సీతకి మాటలు రాలేదు. కాని, లేనిబలం ఎలాగో తెచ్చుకొని హుషారుగా ఇలా మాట్లాడింది. "చీమల పండితులారా! నన్ను



మీరు మీరాజ్యానికి పిలిచినందుకు సంతోషిస్తున్నాను. కానీ మనుష్యులకి చీమలనీ తక్కిన జంతువులనీ చంపకూడదని చెప్పవలసిన విధి నా మీద మీరు పెడుతున్నారు. అందుకు నాకు భయంవేస్తున్నాది. ఎందుచేత అంటే నాకుపడేళ్ళేవయస్సు. మనుష్యులలో చాలా పెద్దవాళ్ళు ఉన్నారు. వాళ్ళు ఎన్నో చదువుకున్నారు. నేను మూడో క్లాసులోకి ఇంకా బడి తీసేక వెళ్తాను. నేను ఇంత చిన్న దానిని అంత పెద్దవాళ్ళకి ఏమిటిచెప్పాలో నాకు తెలియదు…" సీత ఈమాటలు అనగానే పెద్దపండితుడుఅడ్డువచ్చి "సీతాదేవిగారూ! మీకు ఆ భయంవద్దు. మీకు ఈఒక్కరోజులో మేము చదువుకొన్నది అంతా బోధపరుస్తాం. మీరు పండితులలో పండితులవుతారు. అప్పుడు మీరు ఏపని అయినా చెయ్యగలరు." సీత నమస్కారంచేసి కూర్చుంది. పెద్దపండితుడు తక్కినవాళ్ళని సీతకి చదువు చెప్పమన్నాడు.

బాలా! వచ్చేసారి సీత చదువు గురించి చెప్తాను. వెళ్లి పాడుకో.

---

నా బుచ్చేరు

○ శర్మ
○ జగన్నాధ శర్మ
○ భీమ జగన్నాధ శర్మ
○ వెంకటభీమజగన్నాధ శర్మ
○ బుచ్చి వెంకట భీమజగన్నాధ శర్మ
○ సునర్ల బుచ్చి వెంకటభీమజగన్నాధశర్మ.

(బరంపురం)

# పక్షపాతం



లత ఆడపిల్ల, గోపాలుడు మొగపిల్లాడు. ఒకనాడు గోపాలుడు లత గౌను, పరికిణీ తొడుక్కున్నాడు. లత గోపాలుడి చొక్కా షెరాయి వేసుకుంది. ఇద్దరూ షికారు వెళ్లారు. స్నేహితులందరూ గోపాలుడ్ని చూచి పకపక నవ్వేరు!

గోపాలుడు: "చూశావా లతా! వాళ్లందరికీ నేనే చెడ్డ, నీవే మంచి! అందుకే నీ పరికిణీ గౌను వేసుకొన్న నన్ను చూసి అలాగ పకపక నవ్వుతున్నారు కాని, నా చొక్కా షెరాయి వేసుకున్న నిన్ను చూసి నవ్వటంలేదు. ఎంత పక్షపాతమో చూడు వాళ్లకి!"




బాలలూ ! చూచారా ! వొదినా మరదలూ మాట్లాడుకొంటూ, మంచినీళ్లు తీసుకొస్తున్నారు. దీన్నిచూచి, ఇలాగే మీరు మరోకాగితంమీద బొమ్మగీసి, రంగులువేసి; మాకుపంపండి. సుద్దకణికెల రంగులుగాని, నీటిరంగులుగాని వాడవచ్చును. ఎవరిబొమ్మ బాగుంటే వారికి ఈనెల బహుమతులు ఇస్తాం. (పక్క పేజీ చూడండి)

# బాకాసురుడు




పిల్లలారా! చూశారా ఆ బాకారాయుణ్ణి! తమాషాకి, ముద్దు పేరుగా "బకాసురుడు" అని అందాం. ఈ బాకాసురుడు సాధారణంగా పార్కుల్లో సాయంత్రం అదేపనిగా బాకా ఊదుతుంటాడు. ఈ బాకాసురుడికి అసలు పేరు ఒకటుంది—చెప్పండి మరి!......





# ఇం కెవరు? నేనే! నేనే!

బాలిక మేనత్త కొడుకు బాలుడు. ఇద్దరూ చేతులు పట్టుకొని గిఱ్ఱున తిరుగుతూ యీ పాట పాడ్తారు.

బాలుడు: పొంతలోని నీరు
బాలిక: పోసుకొనుమోయి
బాలుడు: పెట్టిలోని డ్రస్సు
బాలిక: వేసుకొనుమోయి
బాలుడు: సంపంగి నూనె
బాలిక: అంటుకొనుమోయి
బాలుడు: అద్దము దువ్వెన
బాలిక: అందుకొనుమోయి
బాలుడు: నీటుగ నాక్రాపు
బాలిక' దువ్వుకొనుమోయి
బాలుడు: చక్కనిచుక్క
బాలిక: పెట్టుకొనుమోయి
బాలుడు: బాగున్నానా?_నేను బాగాలేనా?
బాలిక: పెండ్లికొడుకైనావు ఇం కేమి?
బాలుడు: పెండ్లికూతురెవరవుతారు?
బాలిక: ఇం కెవరు? నేనే! నేనే!

రచన: ఎ, శ్రీరాములు (బుక్కరాయ సముద్రం)

# బువ్వాలాట

రచన: నేతి వెంకటశుభలక్ష్మి

కాంతాలు

బాలా! రావే! నువ్వూ నేను
బువ్వాలాటలు ఆడుదము
ఇదుగో నాకు మైసూరుపాకం
ఇప్పుడు మా అమ్మ పెట్టింది

బాల

నాక్కూస్తవె! కాంతాలు! నే
మా అమ్మనడిగి తెస్తాను
అప్పుడు నీకు పెడతానే! మన
మిద్దరము జతకత్తెలము

కాంతాలు

అల్లాగే నువ్వు ఇంటికివెళ్లి
మీ అమ్మనడిగి మిఠాయి తే
ఇంతలో నేను లలితను పిలుచుకు
ఇప్పుడు వస్తానే బాలా!

బాల

లలితను పిలుచుకువస్తే నేను
నీతో ఆడను కాంతాలు

ఇంటికివచ్చి లక్క పిడతలది
ఇట్టే పట్టుకు పోయింది!

అమ్మతో బాల పేచీపెట్టి
అటుకులు బెల్లం తెచ్చింది
బాలకాంతలు పెంకుముక్కలతో
పొయ్యిలు పెట్టిరి పొదుపుగను
పొయ్యిలమీదను లక్క పిడతలో
అటుకులు బెల్లం అందుంచి
పుల్లముక్కలను పొయ్యిలోపెట్టి
గుడ గుడ మనిపించిరి ఒకేసారి.

అన్నము ఉడికెను ఆకులు తెమ్మని
అటుకులు బెల్లం పెట్టింది
మైసూరుపాకం పెట్టలేదనుచు
బాల తిట్టెను కాంతాల్ని

కాంతాలప్పుడు గుటకు గుటకున
అటుకులు బెల్లం మింగేసి
తిట్టిన కోపముతోను బాలను
కొట్టి రివ్వుమని పరుగెత్తె

బాల గొల్లుమని యేడ్చినంతలో
బాల నెత్తికొని మోదార్చి
చెడ్డ పిల్లలతో ఆడకు బాల
చెడిపోతావని తల్లనియెన్.



# చిచ్చుబుడ్డీ — చల్లని కూజా!



అనగా అనగా "నైజాం" అని ఒక రాజు వున్నాడు. ఆరాజుకి చిచ్చుబుడ్డీలాంటి తలపాగా వుంది. ఆ తలపాగాలో ఈమధ్య చిచ్చుబుడ్డీలాంటి ఊహాలు కలిగాయి. దీపావళీ రోజుల్లో చిచ్చుబుడ్డి "బుస్సు" మంది. కాని వెంటనే చల్లారి పోయింది. ఇప్పుడు చల్లని మంచినీళ్ల కూజాలాగ ఆతలపాగ వుంది.

"దేముడు ఎల్లకాలం చల్లని వూహాలు గలిగించుగాక!" అని నైజాం ప్రజలందరూ కోరుతున్నారు.



6. ద్విత్వాలున్నప్పుడు ఒక్కొక్కప్పుడు అచ్చులకే ద్విత్వాలు వస్తూంటాయి. ఉ:- అమ్మ, మఱ్ఱి, అక్కడ, కఱ్ఱడ,

8. ఒక హల్లు క్రింద ఇంకో హల్లు ఉంటే మాత్రం ఆక్రింద ఉన్న హల్లులు అల్లాగే ఉండి పోతాయి. ఉ:- చక్రము, కచ్రము కృష్ణుడు, పృష్ణుడు.

7. నాన్న, మామ, మొదలైన రెండూ ఒకే అక్షరాలు కల మాటలు వచ్చినప్పుడు సందర్భాన్ని అనుసరించి ఏదో ఒక మార్పు చేసి కొట్టేస్తూండాలి.

ఏదీ! ఈక్రింది పాట చదువుకొని అర్థం చేసుకోండి:

కంస్రాంతి డంపక్కి లాబ చవ్వింది
లాబలో నెవఎన్నో మొబ్బనుల్లాయి.
గంరు గంరుల లాబ గాబానెదుంఇ,
దండులో కొలత్రొక్క పాభచవ్వింది.
లత్త్రదింకులు పాభ టంఆరునాద్ధి,
రేపునోలేదుంఇ రఖ్ధతంమాను.
టాస్లూతిడే లాచ గాబటుంఉంది,
సఱ్తనామం దిపటాస్లూడుమాతు.

## పోలికలు




'బాల' ఆఫీసు
పోస్ట్!
ఎన్ని ఉత్తరాలో!
ఏవీ? వుత్తరాలు?
ఇదుగో తెస్తున్నా అన్నయ్యా

న్న
|
మ్మ - అ - య్య
|
క్క

చుట్టాల చక్రం

★

బాలా! ఈపైన చుట్టాల చక్రంవుంది. చక్రంలో మధ్యన వున్న "అ" అక్షరంతో మొదలుపెట్టి అన్న, అయ్య, అమ్మ..... ఇలాగ ఎందరు బంధువులు ఆ చక్రంలో వున్నారో చెప్పగలవా? నీబంధువులు రెండక్షరాలవారు, మూడక్షరాలవారు, నాలుగక్షరాల వారైనా వుండొచ్చు. ఏదీ జాబితా తయారుచేయి చూద్దాం.

(నేనుచేసిన జాబితా ఈ సంచిక ఆఖరుపేజీలలో చూడు.)

రచన: తాటికొండ సూరికాంతమ్మ (నరసీపట్నం)

## సంక్రాంతిసరదా!




"సంక్రాంతి బాల" మాకు కూడా ఇష్టమే!




# అబ్బబ్బ! ఈ ఎలుకలు!

"అబ్బబ్బ! ఎలకల బాధ జాస్తీఅయిపోతోంది! అదుగో ఆ ఎలుక చూద్దూ పెట్టెల్లో హాయిగా ఎలా కూచుందో! ఆ ఎలుకని ఎలాగేనా పట్టాలి. మెల్లగా వచ్చి దభాలున పెట్టె తలుపు మూసేస్తాను ....

..................

ఆఁ! దొరికావ్! దొరికావ్! .... నీ పని పట్టిస్తానుండు! తిన్నగా తీసుకెళ్లి పిల్లికి ఫలహారం పెడతాను!"

.... .... .... ....

"కిచ్! కిచ్! కిచ్! కిచ్"

.... .... .... ....

"అరెరె! అరెరె! ఎలుక పెట్టెలోనుంచి తప్పించుకొని ఎలాగ బైటికి వచ్చేసింది!"

.... ... ... ....

"అయ్యో! ఈ పెట్టెకి అడుగుభాగం లేదూ!"

# అందని అందాల పండు




బాలా! ఆ అందాల పండు ఆ చెట్టుకొమ్మల్లో వ్రేలాడుతోంది. చిట్టి తమ్ముడు చేత్తో కత్తినిపట్టుకొని దారికోసం చూస్తున్నాడు. కొమ్మలు అడ్డురాకుండా దారిని చూపగలవా?

# గాంధీతాత చిన్ననాటిచరిత్ర

- గాంధీతాత 1869 సం॥ అక్టోబరు 2వ తేదీని పుట్టేడు.
- అంటే గాంధీతాతకి ఇప్పుడు 79 ఏళ్లన్నమాట.

గాంధీతాత పుట్టిన ఊరిపేరు పోర్బంధర్.

- పోర్బంధర్‌లోనే మొదట తనచదువు మొదలెట్టాడు.
- "ఎక్కాలు ఎంతో కష్టపడి చదివే వాడిని" అని గాంధీజీ తన ఆత్మకథలో రాశాడు.
- తరువాత రాజకోటలో ఒకప్రైమరీ బడిలో చదివాడు. బడిలో ఎవ్వరితోనూ మాట్లాడేవాడుకాదు. చాలాసిగ్గు, భయంతో వుండేవాడు. గంటకొట్టగానే బడికి రావడం సాయంత్రం బడిమూయగానే పరుగెత్తుకొని తిన్నగా ఇంటికివెళ్లిపోవడం ఇది జరిగేది. ఏరోజుపాఠాలు ఆరోజే చదివేసుకొనేనాడు.



1883 ప్రాథమిక పాటశాలలో



1883 రాజకోట హైస్కూలులో

- గాంధీతాత చిన్నప్పటినుండి అబద్ధం ఆడేవాడుకాదు.



1890 లండన్‌లో బారిష్టరు చదువుతున్నపుడు.

○ బడిలో లెక్కలుగాని, స్పెల్లింగుగాని రాకపోతే పక్కవాళ్ల పలక చూచి కాపీకొట్టడం ఎన్నడూ చేసేవాడు కాడు.

○ ఒకసారి బడికి ఇనస్పెక్టరు వచ్చాడు. ఇంగ్లీషులో స్పెల్లింగ్ పరీక్ష చేశాడు. 'KETTLE' అనుమాటకి స్పెల్లింగ్ గాంధీజీ తప్పు రాశాడు. కాని, వాళ్ల మాస్టారు, గాంధీజీకి సైగచేశాడు. ఏమని? పక్కవాడి పలక చూసి రైటుగా రాసీమని. గురువుగారే ఇలాంటి పనులు చెప్పినా, గాంధీజీ అటువంటి దొంగ పని ఎప్పుడూ చేయలేదు.

○ ఈసంగతి గాంధీజీ తనఆత్మ కథలోరాస్తూ ఏమన్నాడో తెలుసా? గురువుగారిలో ఎన్ని లోపాలున్నా, వారు గురువుగారు గనుక వారియడల భక్తి, గౌరవం వుండాలి.

○ గాంధీతాతకి, చిన్నప్పుడు హరిశ్చంద్ర నాటకం చూడడం అంటే చాలాసరదా. హరిశ్చంద్రుడులాగ అందరూ నిజంపలుకుతే బాగుండును అనుకొనేవాడు.

○ బడిలో గాంధీతాత చాలాబుద్ధిమంతుడని పేరు పొందేడు. Progress రిపోర్టులో గాంధీజీ నడవడిక ఎప్పుడు మంచివాడుగానే రాసివుండేది.

○ గాంధీజీకి చిన్నతరగతులలో కొన్ని బహుమానాలు, స్కాలర్‌షిప్పులూ వచ్చాయి.



1912 దక్షిణాఫ్రికా సత్యాగ్రహములో.

○ ఎప్పుడేనా గాంధీజీ పొర పాటుచ్చేస్తే చాలా విచా రించేవాడు. కళ్ల వెంబడి నీళ్లుకూడా వచ్చేవి.

○ మేష్టారు ఎప్పుడో ఒక బెత్తంతో కొట్టేరు. అప్పుడు గాంధీజీ ఇలా అనుకున్నాడు. "అవును. నేనేదో తప్పుచేసి వుంటాను. లేకపోతే మేష్టారు ఎందుకు కొడతారు? నాతప్పుకి ఈ శిక్ష అనుభవించవలసిందే" అని మనసులో అనుకొనేవాడు.



1906 ఆఫ్రికాలో వాలంటీరుగా.

○ గాంధీజీ, తన దస్తూరీ కుదురుగా రాయడానికి కాపీలు సరిగా రాసేవాడుకాదు. తాను పెద్దయిం తరువాత దానిని గురించి చాలా విచారించాడు.

○ అలాగే చిన్నప్పుడు గాంధీజీకి ఆటలంటే అంత సరదా లేదట.

○ బడిలో Football, Cricket ఆటలు అందరూ ఆడేవారు. గాంధీజీకి ఆ ఆటలు అప్పుడు ఇష్టంలేదట. పెద్దయిన తరువాత గాంధీజీ అయ్యో! ఆ ఆటలు ఆడివుంటే బాగుండునే అనిపించిందట.

○ చిన్నప్పుడు గాంధీజీ కాలినడకని షికారు వెళ్తూవుండేవాడట. అతనికి అదే సరదా. గాంధీతాతకి ఆ అలవాటు ఇప్పటివరకూ వుంది.

○ గాంధీజీ తన నాల్గవ తరగతినుండి సంస్కృతం నేర్చుకున్నాడు. అలాసంస్కృతం నేర్చుకున్న మూలాన్నే భగవద్గీత, ఇంకా ఇతర గ్రంథాలూ చదివి అర్థంచేసుకున్నాడు.

# చిన్నిరాము - చిన్నిసోము

రాము తమ్ముడు చిన్నరాము; సోము తమ్ముడు చిన్నసోము. రాము గుణాలు చిన్నరామునికి కూడా వచ్చాయి. సోముగుణాలు చిన్నసోముకి వచ్చాయి. ఈదిగువ బొమ్మలో గీరల చొక్కా అబ్బాయే చిన్నరాము. తెల్లచొక్కా వేసుకొన్న అబ్బాయి చిన్నసోము.




చిన్న రాము, వాళ్ళ అమ్మ చెప్పినట్టు విని, గోళ్లు కత్తిరించుకుంటాడు. ఆటల్లో స్నేహితులతో సరదాగా చేతులు కలిపి ఆడుకుంటాడు.




చిన్నసోము అమ్మమాట వినడు. గోళ్లుకత్తిరించుకోక, పెద్దపులి గోళ్ల లాగ పెంచుతాడు. స్నేహితులు, ఆ గోళ్లకు జడిసి వాడితో ఆడుకోరు!

# చమురు దీపం — కొవ్వొత్తిదీపం

అనగా అనగా ఒకవూళ్లో ఒక చమురుదీపం, ఒక కొవ్వొత్తి వున్నాయి.

చమురుదీపం చక్కగా గోడమీద వుండేది.

కొవ్వొత్తి, ఒకగూట్లో విరిగిపోయిన తాళంచెవులూ, మేకులూ అవీ వుంటాయి, పాతడొక్కు—ఆడొక్కులో పడివుండేది.

చమురుదీపం, రోజూ చక్కగా నిగ నిగలాడుతూ, తళ తళలాడుతూ, వెలుగుతూ గర్వంగా వుండేది.

కొవ్వొత్తి అలామూలబడి వుండేది.



ఇంతట్లోకీ—యుద్ధంవచ్చింది. యుద్ధంలో కిరసనాయిలు కరువు వచ్చింది.

చమురుదీపం మూలబడింది. గర్వభంగం అయింది. అప్పుడు కొవ్వొత్తి బైటికివచ్చింది.

"బాలా! నన్ను వెలిగించు. నేను బతికివున్నంతసేపూ నీకు దీపంఇస్తాను. నేను పూర్తిగా కాలిపోయేవరకూ నీకు సేవచేస్తాను" అంది. చూశారా! మూలబడియున్న చిన్నకొవ్వొత్తి ఎంత ఉపయోగమో! మీరు ఎప్పుడూ ఒక కొవ్వొత్తిని ఇంట్లో దాచి వుంచండి. సమయానికి పనికివస్తుంది.

# బలేమంచిచోటు

[బలే మంచిచోటు అందరికీ ఇష్టమే! ఈ కథలో గోపు బలేమంచిచోటు ఎక్కడుందో తెలుసుకున్నాడు. చదవండి మీకుకూడా తెలుస్తుంది - సం॥]

గోపు అందమైన చిన్నపిల్లవాడు. గోపుని చూస్తే, వాళ్లమ్మకీ, నాన్నకీ ఎంతోముద్దు. గోపువుండే ఇల్లు ఒకపెద్దమేడ. పెద పెద్ద గదులూ, అద్దాల కిటికీలు, వీధికి పెద్దగేటు, కాంపౌండు, రకరకాల పూలమొక్కలు, అన్నిటితోటి ఆయిల్లు కలకలలాడుతూ ఎంతో బాగుంటుంది.

కాని గోపుకి మాత్రం ఆయిల్లంటే ఇష్టంలేదు. ఆయింటిని చూస్తే, గోపుకి కోపంవచ్చింది. అన్నంతినడం మానేశాడు. బొమ్మలతో ఆడుకోడం మానేసాడు. "ఛీ! ఈ యిల్లేమీ బాగులేదు. ఎప్పుడు చూసినా ఈ పాతఇల్లే- ఈ పాతబొమ్మలే- ఈ పాత అమ్మే-విసుగొస్తోంది. ఈ యిల్లు వదలి, నేనెక్కడికేనా వెళ్లిపోతాను. అన్నిటికంటే బలే మంచిచోటు ఎక్కడవుంటే, అక్కడ హాయిగా వుండిపోతాను" అనుకున్నాడు.

అనుకొని, ఆమర్నాడు పొద్దున్నే, ఎవ్వరికీ చెప్పకుండా, జేబులో అయిదణాలు మాత్రం వేసుకొని, ఇంట్లోంచి వెళ్లిపోయాడు. ఎక్కడికి?......... ఎక్కడ బలే మంచిచోటువుంటే అక్కడికి-అని బయలుదేరాడు.

అలా వెళ్లగా వెళ్లగా ఒక



చోట పెద్ద ఉత్సవం జరుగుతోంది. ఆ వుత్సవంలో ఎక్కడచూసినా అందరు ఎంతో సంతోషంగా వున్నారు. అక్కడ ఒక చోట రంగులరాట్నంకూడా వుంది. ఆరంగులరాట్నం గిర్ర్ర్ర్ మని తిరుగుతూ వుంటే, దాని గుర్రాలు కిందకీ మీదకీ వూగుతూ ఎంతో తమాషాగా వున్నాయి. బలే! ఆయ్ హాయ్! ఈ రంగుల రాట్నం ఎంత బాగుందో! నేను ఈ రంగులరాట్నం ఎక్కి, గిర్ర్ర్ మని తిరుగుతూ, ఇక్కడే హాయిగా వుండిపోతాను. ఇదే బలే మంచి చోటు” అనుకున్నాడు గోపు.

వెంటనే గోపు రెండణాలకి ఒక టిక్కెట్టు కొనుక్కొని, రంగులరాట్నం గుర్రం ఎక్కేడు. చుట్టూ గిర్ర్ర్ మని తిరుగుతూవుంటే, గోపు ఆనందం ఏమని చెప్పను! 5 చుట్లు తిరిగి, రంగులరాట్నం ఆగిపోయింది. గోపుకి ఇంకా ఎక్కాలని వుంది. ఒకటే సరదా. కాని ఎలాగ? చేతిలో ఒక్కఅణా మాత్రమే వుంది. టిక్కెట్టు ఖరీదు బేడ. ఎలాగ?.......... ఇంతలో ఆ రంగులరాట్నం వాడువచ్చి,



“ఏయ్ అబ్బాయి, టిక్కెట్టు లేందే నువ్వెక్కడానికి వీల్లేదు. ఫో” అన్నాడు. పాపం, గోపు చిన్న ముఖం చేసుకొని, అక్కడ్నించి వెళ్లిపోయాడు.

అలా విచారంగా వెడుతూ వుండగా వుండగా, గోపుకి ఆకలి వేసింది. ఆకలివేయడంతోటే అమ్మ జ్ఞాపకం వచ్చింది. ఇంటి దగ్గరవుంటే, ఆవేళకి, అమ్మ వేడి వేడి బువ్వకలిపి, కడుపునిండా పెట్టేది. అమ్మ, వెండికంచంలో బువ్వకలిపి, వంటింటి గుమ్మం దగ్గర, తనకోసం కనిపెట్టుకుని కూచుందేమో, అనుకున్నాడు గోపు. పోనీ ఇంటికి వెడితే?.... ఛీ! నేను వెళ్లను. అనుకున్నాడు.

గోపు నడుచుకుంటూ కొంత దూరం వెళ్లేడు. బలే! కమ్మటి వాసన! బలే! మిఠాయి దుకాణం! తీపి తీపి జిలేబి, పూస



పూస లడ్డు, అన్నీ వున్నాయి, ఆమిఠాయి దుకాణంలో. ఆయ్ హాయ్! చక్కగా తినడానికి కావలసినన్ని లడ్డూలున్నాయి.

"ఓయ్, మిఠాయి వాడా, నాకోలడ్డుండ ఇవ్వవూ?"

"లడ్డూ ఒక్కొక్కటి పావలా"

"అయ్యో, నాదగ్గర ఒక అణా వేవుంది. నాకు ఆకలేస్తోంది. ఎలాగ?"

"అణాకి లడ్డూరాదు. ఇందఈ పొట్లంతీసుకో. ఫో"

గోపు ఆపొట్లం విప్పిచూసేడు. అందులో నాలుగు పకోడీలు వున్నాయి. ఆనాలుగు పకోడీలు తిని, వీధికొళాయిదగ్గర కడుపు నిండా మంచినీళ్లు తాగేసి, మళ్లీ బయలుదేరేడు.

అలా వెళ్లగా వెళ్లగా ఒక పెద్ద పార్కు కనబడింది. ఆ పార్కులో ఎక్కడచూచినా కలకలలాడుతూ పిల్లలందరు సరదాగా ఆడుకుంటున్నారు. కొందరు పిల్లలు ఉయ్యాలలూగుతున్నారు. కొందరు నవ్వుకుంటూ గెంతుతూ, పరుగెత్తుతూ ఆడుకుంటున్నారు. ఒకచోట రేడియో పాడుతూ వుంటే, పిల్లలు దానిచుట్టూ కూచొని వింటున్నారు. బలే! ఈ పార్కు ఎంత బాగుందో! ఎంతమంది పిల్లలో! నేను చక్కగా వీళ్లందరితో ఆడుకుంటాను. అన్నికంటే ఈపార్కే బలే మంచిచోటు. నేను ఎప్పుడూ ఇక్కడే వుండిపోతాను — అనుకున్నాడు. ఆపిల్లలందరితో కలిసి చాలాసేపు ఆడుకున్నాడు. ఇంతలో సాయంకాలం అయింది. చీకటిపడుతోంది. పిల్లలందరు, ఒక్కొక్కరు ఇళ్లకి వెళ్తున్నారు. "గోపూ, చీకటిపడుతోంది. ఆకలేస్తోంది. ఇంటికి వెడతాం. అంటూ అందరు వెళ్లిపోయారు.

పార్కు అంతా నిశ్శబ్దం. గోపు మాత్రం దిగులుగా బిక్కమొహంతో, ఒంటరిగా, ఒక బెంచీమీద కూచున్నాడు. ఛీ! ఈపార్కు ఏమీ బాగులేదు. అనుకున్నాడు. ఆకలేస్తోంది. ఇంటి



దగ్గర అమ్మ, కమ్మని నెయ్యివేసి వేడి వేడి చారూబువ్వ, పాలూ బువ్వ కలిపిపెట్టడం జ్ఞాపకం వచ్చింది. అలా అమ్మని తలుచుకుంటూ కూచున్నాడు. ఇంతలో ఒక మిలిటరీ సిపాయి అక్కడికి వచ్చాడు.

"ఎవరబ్బాయీ, నువ్వు?"

'నేను గోపుని.'

"ఏమీ ఇలా విచారంగా వున్నావు?"

గోపు ఏడుపుముఖంతో సంగతంతా చెప్పేడు. తనకి ఇంటిమీద కోపంరావడం, అన్నిటికంటే బలే మంచి చోటుకోసం తను బయలుదేరడం, రంగులరాట్నం, మిఠాయి దుకాణం, పార్కు మొదట బాగున్న తరువాత బాగులేక పోవడం, ఈ కథంతా చెప్పేడు.

సిపాయి, గోపుసంగతంతా తెలుసుకొని తనలో నవ్వుకున్నాడు. "అబ్బాయీ, నేను ఈ ప్రపంచంలోవున్న దేశాలన్నీ చూచివచ్చేను. అన్నిటికంటే బలే మంచిచోటు ఏదో నాకు తెలుసును. నాతోరా. నీకు చూపెడతాను." అన్నాడు.

గోపు లేచి ఆ సిపాయివెంట బయలుదేరేడు. ఇద్దరూ ఆపార్కు దాటేరు. మిఠాయి దుకాణం దాటేరు. రంగులరాట్నం దాటేరు. ఇంకా అలా రాగా రాగా పెద్ద మేడఇల్లు కనబడింది. ఎవరిది? మనగోపు ఇల్లే! అదుగో, గేటు దగ్గర గోపుఅమ్మ! గోపుకోసం వీధులో చూస్తూ నిలుచుంది.

గోపు అమ్మని చూసేడు. ఒకటే సంతోషం! గబగబా పరుగెత్తుకుంటూవచ్చి, అమ్మని గట్టిగా పట్టేసుకున్నాడు.

ప్రపంచంలో అన్నిటికంటే బలేమంచిచోటు మనఇల్లే-అని అప్పుడు తెలుసుకున్నాడు గోపు.



"అయ్యా కరుణించండి, దిక్కులేని దానిని. నా కెవరూ సాయమురారు. ఎలాగో ఒకలాగ నామూది కెత్తండి" అని బతిమాలగా బతిమాలగా అతడు ఒప్పుకొని ఎత్తడానికి ఉంకించి ఉంకించి "అరి బాబో! ఇది నే నెత్తలేను" అని అన్నాడు.

అప్పుడా పేదరాలు "ఈ బస్తామట్టి బరువే తమరు ఎత్తలేకపోతే లక్షల బస్తాలమట్టి బరువును కల కాలమూ మొయ్యాలని ఎల్లా సాహసించారండీ?" అని అన్నది.

ఆ లోభికి ఈ మాటలు సూటిగా తగిలినై. అతడు వెంటనే ఆమె పొలం ఆమెకిచ్చి యిలా అనుకున్నాడు:

బలిమిని మోసానఁ బడసిన సొమ్ము
అంతరాత్మకు కూడదని నాటు నమ్ము.

★

# పువ్వులతో రాణీ



బాలా!

ఇది

పూల బాల!

తలా, ఒళ్లూ,

కాళ్లూ, చేతులూ

అన్నీ పూలే!

ఏమీ వెతకకుండానే చటక్కున తీసి చూపగలిగాడు.' అన్నారు తెలివైన స్కౌటు మేష్టారు. ప్రసాదరావు కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ ఆశ్చర్యంగ చూసాడు.

'విచారించకు. గాంధీ అంతటి మంచివాడినే ఎవరో చంపాలని ఆయన మీద బాంబు విసిరారట! మంచివాళ్ళ తరుపునా భగవంతుడుంటాడు. భగవంతుడు మనపక్కనుంటే మనకేం భయం?

చెడ్డవాళ్ళకి చెడ్డపనులను చేయడమే స్వభావం. మంచివాళ్లకి మంచిపనులు చేయడమే అలవాటు కనుక వెంకటరావును ఏమీ చేయక స్నేహితునిగనే చూసుకుని ప్రేమిస్తూండు అని స్కౌటు మేష్టారు చెప్పారు. మేష్టారి మాటలవల్ల ప్రసాదరావుకి ఎంతో ఉత్సాహం కల్గింది.

చాలరోజులు గడిచాయి. ప్రసాదరావుమీద వెంకటరావు ఇంకా చాలా లేనిపోని నేరాలు మోపాడు. కాని ప్రసాదరావు ఏమీలెఖ్ఖ చేయలేదు. ఇదివరకులాగే ప్రేమతో చూస్తున్నాడు.

ఒకనాడు ఇద్దరుపిల్లలు వెంకటరావుని కిందపడేసి బాదుతున్నారు. ఆ చుట్టుపక్కల ఎవరు లేరు. ప్రసాదరావు ఏదో పనిమీద ఆ దారిని పోతున్నాడు. వెంకటరావుని కిందపడేసి మిగతా ఇద్దరుకొట్టడం చూచాడు. వెంటనే పరుగెత్తికెళ్ళి, వాళ్ళిద్దర్ని కొట్టి వెంకటరావుని విడిపించాడు. వెంకటరావు, ప్రసాదరావుని చూచి తలవంచుకున్నాడు.



వెంకటరావు ఇల్లా గనుకున్నాడు: "అరెరే! ప్రసాదరావుని ఎన్ని కష్టాలు పెట్టినా, నామీద వాడికి కోపమే లేదుగదా! నిష్కారణంగ, అన్యాయంగ వాడిమీద ఎన్ని పితూరీలు చేసానో!! ఛీ ఛీ. వెధవ బ్రతుకు నాది. బ్రతికినంత కాలం మంచివాడల్లే బ్రతకాలి గాని చెడ్డవాడనిపించుకుని బ్రతకకూడదు." వెంకటరావు తనలో చాలా విచారించాడు.

ప్రసాదరావు వెంకటరావుని నడిపించుకుంటూ వస్తూన్నాడు.

# ఆరుగురు బాలురు

బాలా! ఈ ఆరుగురు బాలురూ ఎంత గమ్మత్తుగావున్నారో! ఆ వుంగరాలజుత్తు, ఆ కనుబొమ్మలు, ఆ కళ్లు, ఆ నాలుకలు—బలే తమాషాగా వెక్కిరిస్తున్నారు...అందరూ ఒక్కలాగేవున్నారు-కాని-



1



2



3



4



5



6

వీరిలో ఇద్దరు కవలపిల్లలున్నారు. ఏ ఇద్దరూ కవలపిల్లలో బొమ్మలు జాగ్రత్తగా చూచి పోల్చుకోగలవా?

(జవాబు ఈ సంచికలోనే వుంది)

**తాను.** ఇరవైనాలుగు ఘంటలూ **మీతో** ఎదురుగానేవుండి **పాఠాలు** నేర్చుకుంటాను" అని **అన్నాడు.**

సూర్యుడు సరే **అన్నాడు.** **అప్పుడు** హనుమంతుడు ఏం చేశాడో తెలుసా?

ప్రపంచంకంటే **పెద్దగా** తన శరీరాన్ని **పెంచాడు.** ఆకాశం అంత ఎత్తుగా **ఎదిగాడు.** భూమికి పడమటి దిక్కు చివరన ఒక పాదము, తూర్పు దిక్కు చివరన ఒక పాదమూ ఉంచి నిలువుగా నిలుచున్నాడు! (బొమ్మచూడు.) అలాగ నిలబడి సూర్యునికి ఎదురుగా ముఖం త్రిప్పుకుంటూ చదువుకోడం **మొదలు పెట్టాడు!**

భూమికంటే పెద్దగా పొడుగ్గా వుండడం **మూలాన్న హనుమంతు**డికి పగలూ రాత్రీ కూడా సూర్యుడు కనుబడుతూ వుండేవాడు. అలాగ ఒక నిముషమేనా వదలక, ఎంతో శ్రద్ధతో సూర్యుడిదగ్గర హనుమంతుడు విద్య నేర్చుకున్నాడు. కొన్నాళ్లకు అలాగ అన్ని విద్యలూ నేర్చుకొని గొప్ప పండి



# దువ్వెన గారడీ!

సంపాదన: కొట్రా సరోజిని (నెల్లూరు)

బాలా !

నీకు ఈగారడీ తెలుసునా? తెలియకపోతే చెప్తాను నేర్చుకో!

ఈ గారడీ నువ్వు తలంటి పోసుకున్నరోజున చేయాలి.

ముందుగా ఒక పాతకాగితం చిన్న చిన్న ముక్కలుగా చించు. ఆ కాగితం ముక్కలు టేబిలు మీదవుంచు. తరువాత ఒక దువ్వెన చేతితో పట్టుకో. కర్ర దువ్వెన, కొమ్ముదువ్వెన, దంతం దువ్వెన పనికిరావు, ఇప్పుడు బజారులో కొత్తగా అమ్ముతున్నారు ప్లాస్టిక్ దువ్వెనలు—ఆ దువ్వెన కావాలి. ఆదువ్వెనతో నీతలదువ్వుకుంటూ ఇలాగ ఉపన్యాసం చెయ్యి.





"సోదర సోదరీమణులారా! ఇదుగో చూడండి. ఈ టేబిలు మీదఉన్న కాగితంముక్కల చేత సర్కస్ చేయిస్తాను. నేను చెప్పినట్లు ఈ కాగితంముక్కలు భరతనాట్యం చేస్తాయి. ఇదుగో చూడండి—ఓం! కాళీ! మహాంకాళీ! అంబ! జగదాంబ! రాజా! నారాజా! నటరాజా! ఆడవే! తైతకలాడవే! ధింతకలాడవే!" అంటూ, నీ జుట్టును, దువ్వెనతో గబ గబ దువ్వుకుంటూ, ఆదువ్వెనను కాగితంముక్కలకు కొంచెం ఎత్తుగా పెట్టు.



కాగితపు ముక్కలు ఎగిరి దువ్వెనకు అంటుకుంటాయి! అవి అంటుకునేలోపల దువ్వెనను పైకిమెత్తితే అవి మళ్లీ కిందిగి పడిపోతాయి. దువ్వెన ఇటూ, అటూ, తిప్పితే కాగితంముక్కలు కూడా ఆ దువ్వెనవైపు పరుగిడుతాయి. ఇలాగ ఆ కాగితం ముక్కల్ని గెంతించి తమాషాచేయవచ్చును. కావలిస్తే చేసిచూడు. ఈ గారిడీ ఎవరు నేర్పేరు అంటే- "బాల"లో చదివేనని ఎవ్వరితోనూ ఈరహస్యంచెప్పకుమా!

అందుకే అందరికీ భయంగావుంది.

ఇలా కొన్నిరోజులు గడచిపోయాయి. గుఱ్ఱానికి రోగం నయంకాలేదు. రోజూ ఉదయం ఒక సేవకుడు, సాయంకాలం ఒక సేవకుడు గుఱ్ఱపుశాలకు వెళ్ళి చూచివచ్చి రాజుకు చెపుతున్నారు. మామూలుగానే కాలం గడచిపోతున్నది.

ఇలావుండగా ఒకరోజు గుఱ్ఱం చచ్చిపోయింది. ఉదయం వెళ్ళిన సేవకుడు చూచాడు. ఈవార్త రాజుగారికి చెపితే ఉరితీయిస్తాడు. ఎలాగ? ఓ తెలివిగల సేవకుడు "సరే నేనువెళ్ళి రాజుగారికి ఈసంగతి చెపుతాను. మీరు దిగులుపడకండి." అన్నాడు. అయ్యో! నిన్ను రాజుగారు ఉరితీయిస్తారేమో—" అని వాళ్ళంటే "మఱేమీ ఫరవాలేదు" అని బయలుదేరాడు.

"గుఱ్ఱానికి ఎలావుంది?" అని అడిగాడు ఫ్రెడరిక్.

"ప్రభూ! గుఱ్ఱం ఎప్పటి చోటులోనే వున్నదండి. పండుకుని వున్నదండి. కదలడంలేదండి. గడ్డి మేయడం లేదండి. నీళ్ళు తాగడం లేదండి. ఊపిరికూడ పీలుస్తున్నట్టు లేదండి. మఱేమో—" అని ఇలా చెపుతున్నాడు.

"ఐతే గుఱ్ఱం చచ్చిపోయివుండాలి!" అన్నాడు ఫ్రెడరిక్.

"ఔనండి—ఆమాట ముందుగా తమరే సెలవిచ్చారండి" అన్నాడు సేవకుడు.

ఇక రాజు ఏం చేస్తాడు? ఎవరిని ఉరితీయిస్తాడు? మెదలకుండా ఊరుకున్నాడు.

## గోరుముద్ద:

మూడు బొమ్మలతో ముచ్చటైన కథ



పాపకి అమ్మ గోరుముద్ద పెట్టేటప్పుడు
పరధ్యానంగా వుంటే ఈ బొమ్మలోలాగ
జరుగుతుంది....ఏం?

"ఈశ్వర్"




రచన : కొండపల్లి వెంకటరామదాస్, తుని.

# 10-వ మజిలీ

## "కోతుల విందు కథ"

బాలా! క్రిందటి నెలలో మన తాతయ్య బాలయ్య పండగ సందడిలో ప్రయాణం కాస్త ఆపేరు. ఆతరువాత తిరిగి ప్రయాణం సాగించి, అలా వెళ్తూవుండగా తోవలో ఒక పెద్దతోట కనబడింది. ఆ తోటలో చెట్లు బారులు బారులుగావుండి, ఒక్కొక్క చెట్టు కింద ఒక్కొక్క రాతిబండ పడి వుంది. ఇదిచూచి మన బాలయ్య ఈ సంగతేమిటని తాతయ్య నడిగేడు.

తాతయ్య మొదలెట్టాడు. "బాలయ్యా! ఇది ఈ నాటి ముచ్చటకాదు. త్రేతాయుగం నాటిది. రామాయణ కాలంలోనిది. శ్రీరాములవారు సీతను చెరవిడిపించి తిరిగి అయోధ్యకు వచ్చేస్తున్న సమయంలో జరిగిన సంగతి.

విను, చెప్తాను. రాములవారూ లక్ష్మణస్వామి, సీత, జాంబవంతుడు, హనుమంతుడు అందరూ వస్తూవుండగా ఈ తోటచేరగానే రాములవారికి ఒక బుద్ధి పుట్టింది. ఏమిటంటే - లంకలో యుద్ధంలో తనకు సహాయంచేసిన హనుమంతుడు, సుగ్రీవుడు మొదలైన కోతులన్నిటికీ ఒక గొప్ప విందు చేద్దామని. అనుకోవడమేమిటి, వెంటనే ఆ తోటలోనే విందుకి అన్ని ఏర్పాట్లూ జరిగాయి.

సరే, ఈవార్త ఎలాగో కోతులకు అందింది. ఎక్కడలేని కోతులూ తలోక రాతిబండ దొర్లించి తెచ్చుకొని, ఒక్కొక్క చెట్టుకిందా, హనుమంతుడుగారి ఆజ్ఞప్రకారం తయారుగా కూర్చున్నాయి. వంటలు పూర్తికాగానే ఆకులు వేయడం ఆరంభించారు.

విస్తళ్లలో కూరలు, పచ్చళ్లూ, రకరకాల పిండివంటలూ అలా వడ్డించేస్తున్నారు. ముసిలి కోతులు, పిల్లకోతులు ఎంత వేగిరం తిందామా అని ఉబలాట పడుతుంటే అంత తాపీగా వడ్డనలు జరుగుతున్నాయి. వడ్డన పూర్తి అవుతేనేగాని ఎవ్వరూ ఏమీా తినరాదని హనుమంతుడుగారి హుకుం!

విస్తళ్లలోవున్న పచ్చళ్లూ అవీ ఘుమఘుమ లాడుతున్నాయి. కోతులనోర్లు ఊరుతున్నాయి. అయినా హనుమంతుడిగారి ఆజ్ఞప్రకారం అలాఅన్నీ కూర్చున్నాయి. ఆఖరు పంక్తిలో ఆఖరున కూర్చున్న ఓచిన్నకోతికి మాత్రం ఆకలి ఎంతకీ ఆగలేదు. ఇటూఅటూ చూచింది. పైకి చూచింది. అక్కడే పైన చెట్టుకొమ్మకి ఒక చిన్న మామిడిపిందె కనబడింది. చుట్టుప్రక్క లొకసారి చూచి, ఊపిరిబిగించి చెంగున మీాదకుఎగిరి, ఆమామిడి పిందెను తెంపుకొని మళ్లా నేలకు గెంతింది. ఎప్పుడైతే ఈ కొంటెకోతి గెంతిందో, తక్షణందాని ప్రక్కనున్న ఇంకో కోతి ఏమిటో అనుకుని ఒకసారి గెంతేసింది. ఇలాగ, దాని ప్రక్కనున్న కోతి, అలా, అలా అన్ని కోతులు గెంతటం మొదలెట్టాయ్! ఈ విధంగా ఒకదాన్ని మించి ఒకటి గెంతటం మొదలెట్టాయ్! ఆకులలో వేసినవన్నీ దుమ్ముపాలవుతున్నాయ్! హనుమంతుడు మొదలైన వారెంత చెపుతూన్నా వినిపించుకోవటం లేదు. మహాకల్లోలంగా గెంతేస్తూన్నాయ్ ఈకోతులన్నీ!



# చెల్లికి బహుమానం

రచన: వి. రామస్వామి (మదనపల్లి)

నేను సెలవుల్లో మావూరు (కడప) కి వెళ్లాలని సామానులన్నీ కట్టిపెట్టి, బజారుకి వెళ్లాను. మా చెల్లాయికి రోజా పువ్వులంటే ఎంతో ఇష్టం. సరే, ఎనిమిది అణాలిచ్చి మంచి రోజాపూలు కొని తడిగుడ్డకి చుట్టాను.

మర్నాడు పొద్దున్న రైలు ఎక్కాను. కడపకి పోవాలంటే, రేణిగుంట స్టేషనులో దిగి, తిరిగి వేరేరైలు ఎక్కాలి. ఆ రైలు కూడా ఎక్కాను. నందలూరు, రాజంపేట స్టేషన్లువచ్చాయి. తరువాత స్టేషను కడప.

సరిగ్గా 12-30గ॥కు రైలు కడప చేరింది. ఒక కూలివాడినిపిలిచి, సామానులుదించి, ప్లాటు ఫారం మీద నడుస్తుండగా నాకళ్లు నేను నమ్మలేకపోయాను! ఆరైలులో నించే మా నాన్న, అమ్మా, చెల్లాయి-ముగ్గురూ దిగారు. నేను తెల్లబోయి చూస్తున్నా. ఇంతలో మానాన్న నాదగ్గరికివచ్చి, "రామం! మేము నిన్న తిరుపతికి పోయి వుంటిమి. సుమిత్రకు (చెల్లాయికి) వెంట్రుకలు తీయుటకు ముడుపు కట్టియుంటిమి కదూ! నీకు జాబు కూడా వ్రాసి యుంటిమి. జాబు అందలేదూ?"- అని అన్నారు.




చెల్లాయి తల చూచేసరికి, నా చేతిలోని రోజా పూలకట్ట నాకు తెలియకుండ నే కింద పడింది!!!




రచన: ఉ. శ్రీనివాసరావు (మదరాసు)

అనగా అనగా ఒక రాజు వుండేవాడట. ఆ రాజు అమాంతంగా గొప్పవాడయి పోవాలనుకున్నాడు. ఒక్కసారి గొప్పవాడు ఎల్లాఅయిపోతాడు? అందుకని అదేపనిగా ఆలోచించాడు. ఏదో ఒక గొప్పపని యిదివరకు ఎవ్వరు చేయనిది చేద్దామనుకున్నాడు. ఆఖరికి ఒక వుపాయం తోచింది ఆ రాజుకి. తాతలు ముత్తాతలు కాలంనుంచి వస్తూన్న రాత్రిని, పగలుని మార్చివేద్దామనుకున్నాడు. అంటే పగలు, రాత్రి తారుమారు చేద్దామనుకున్నాడు. ఎల్లా చెయ్యగలడు? పగలు వచ్చే సూర్యుడు పొమ్మంటేపోడు! రాత్రి వేళ సూర్యుణ్ణి రమ్మంటేరాడు! అందుకని ఏం చేసాడనుకున్నారు! "పగలుచేసే పనులన్నిటిని రాత్రి పూటచేయమని పగలు తలుపులన్నిమూసి పడుకోమని ఆజ్ఞాపించాడు రాజు. "ఇదెక్కడిరాజు బాబు! పిచ్చిగాని ఎక్కిందా?" అని ప్రజలంతా ఆశ్చర్యపడ్డారు. "తలుపులన్ని మూసుకొని పగలయితే పడుకోగలం, కానిరాత్రిళ్లు చీకట్లో పనులు ఎల్లాగ చేసుకోడం" అని ప్రజలంతా భయపడ్డారు.

పూర్వకాలంలో ఆముదం దీపాలు, కాగడాలు రాత్రిళ్లు వెలిగించుకునేవారు. అవి అట్టే వెలుగును యిచ్చేవికావు. గుడ్డిదీపాల్లావుండేవి. అందుకని పగలే అన్ని పనులను చేసుకొని రాత్రిళ్లు పడుకునేవారు. రాత్రిళ్లు ప్రయాణాలు మానుకునేవారు. చీకటిగావుంటే వున్నవస్తువులు సరిగా కనిపించవు. పురుగుపుట్ర కనిపించదు. అప్పుడువుండే దీపాలు ఎక్కువ కాంతిని యివ్వలేకపోయేవి. దీపంచుట్టు కొంతమేర మాత్రం వెలుతురువుండేది. అందుచేత ఏవైనాపనులు చేద్దామనుకుంటే వీలుండేదికాదు. పైగా

# చిన్ని రాము - చిన్ని సోము

చిన్ని రాము - చిన్ని సోము-ఇద్దరూ కలిసి ఆడుకుంటూవుండగా, కాలుజారి ఇద్దరూ కిందపడ్డారు. ఇద్దరి ముణుకులకూ దెబ్బతగిలింది.

రాము వెంటనే ఇంటికివచ్చి దెబ్బకు మందు పెట్టించుకుని, కాలికికట్టు కట్టించుకున్నాడు.

సోము మందు పెట్టించుకోలేదు.




రాముదెబ్బ రెండురోజుల్లో మానిపోయి, రాము హాయిగా ఆడుకుంటున్నాడు. సోము దెబ్బ ఇంకా మానలేదు. కాలునొప్పితో బాధపడుతూ ఏడుస్తున్నాడు.



# తరువాత?

రాము

పొద్దున్నే

నీళ్లు పోసుకున్నాడు...



భోజనం

చేశాడు...



పుస్తకాలు

పట్టుకున్నాడు...

తరువాత—?

(... పేజీ చూడు)

వెదకీవెదకీ రత్తయ్యా
తుదకిక్కడికే చేరాడూ
గౌతమబుద్ధుడు రత్తయ్యా
గౌతమశిష్యుడు రామన్నా

రత్తయనలభై యెకరాలూ
దొంగలకే పంచిచ్చాడూ

రామన్నా పాపయ్యానూ
కలిసే పనిచేస్తారిపుడూ॥

రత్తయ్యా ముత్యాలమ్మా
రవ్వారట్టూ లేకుండా
పూర్వపుకుంచెడు పొలమొకటే
పొట్టకు సేద్యంచేస్తారూ॥

# మంచి స్నేహితులు

బాలా! ఈ దిగువ బొమ్మలో చూచావా ఐదుగురు స్నేహితులు చేతులుకలుపుకొని, జట్టుగా ఎలాగ ఆడుకుంటున్నారో!




పాఠశాల పంతులయ్యా, వాచక పుస్తకాలయ్యా, నల్లా పలకయ్యా, పుల్లా బలపయ్యా, అంగుళం బద్దయ్యా—ఈ అయిదుగురూ కలుస్తేనే వుంది వినోదం, విజ్ఞానం. ఏం?

తప్పకుండా కొట్టుటకలవాటుపడిరి. ఇది వారికెంతో ఆనందముగా యుండెను. అప్పుడు బీదబాలలూ, ధనిక బాలలూ కలసి బయలు దేరారు. "బాల సంఘాలకూ జై" అంటూ వీధులంట వారివారి ఆయుధాలు పట్టుకొని. ఇదంతా జమీందారు యొక్క రౌడీలు చూచారు. తక్షణమే బయలు దేరేరు రౌడీలు, వారినికొట్టడానికి. బాలలందరూ ఎక్కువ సంతోషముతో వారివారిఆయుధాలైన, ఉండేలబద్దలు, పంగల కఱ్ఱలూ, పట్టుకొని మట్టిడండలతో బాలలు కొడ్తూంటే, ఆ దెబ్బలకు ఆగలేక అందరూ చెల్లా చెదరైపోయారు.

చూచారా! బాలసంఘాలబలం. సింహమును, చిట్టెలుక ఆడించినట్లుంది ఇదంతాను. ఆరోజు మొదలు, జమీందారు, రౌడీలు బీదలనూ, భాగ్యవంతులనూ సమానంగా చూసేవారు. ఇదంతా ఎందుకు జరిగిందో తెలుసా? బాలసంఘముయొక్క బలమే దీనికి కారణము అని అర్థము.



# నేనే గెలుస్తాను-పందెం!

రచన: కాశీపట్నపు సాంబశివరావు (వాల్తేరు)

బాలా! చదరంగం ఆట ఎప్పుడేనా చూచావా? ఆ చదరంగం ఆట నీకు రాకపోయినా, నువ్వు ఇద్దరితో ఆడి, పందెంలో ఏ ఒకరితోనైనా గెలువగలవు. అదెలాగో తెలుసా?

రెండు చదరంగం బల్లలు తెచ్చి, ఇద్దరిదగ్గర చెరో చదరంగం బల్ల పెట్టు. మొట్టమొదట, మొదటి పెద్దమనిషి ఎత్తు వేస్తాడు. నువ్వు ఆ ఎత్తుచూచి, తిన్నగా రెండో చదరంగం బల్ల దగ్గరకు వెళ్లి, మొదటి పెద్దమనిషి వేసినఎత్తే నువ్వు రెండోబల్లమీద వేసి ఆట ప్రారంభించు. అప్పుడు రెండోబల్లదగ్గర పెద్దమనిషి, దానికిజవాబు ఎత్తువేస్తాడు. సరిగా ఈజవాబుఎత్తే నువ్వు మొదటబల్లమీద వెయ్యి. దీనికి జవాబు ఎత్తు మొదటిపెద్దమనిషి వేస్తాడు. ఈఎత్తు నువ్వు రెండోబల్లమీద వేస్తావు. రెండవబల్లమీద వచ్చిన జవాబును తిరిగినువ్వు మొదటిబల్ల మీద వేస్తావు. ఇలాగ ఈబల్లమీదఎత్తు ఆబల్లమీద, దానికివచ్చిన జవాబు ఈబల్లమీద ఆడుతూవస్తే, నువ్వు ఆఇద్దరిలో ఒకరిమీద తప్పకుండా గెలుస్తావు, కావలిస్తే ఆడిచూడు.



# బ్రహ్మసృష్టి - విశ్వామిత్రసృష్టి

బాలా! ఈ ప్రపంచం, చెట్లు, చేమలు, మనుష్యులు, జంతువులు, పక్షులు, చేపలు-అన్నిటినీ బ్రహ్మ సృష్టించేడని అంటారు. పూర్వం విశ్వామిత్రుడనే మహాఋషి వుండేవాడు. ఆ విశ్వామిత్రుడికి దేముడిమీద కోపంవచ్చి, తానుకూడా బ్రహ్మంత వాడినిఅని అనిపించుకుందుకు కొన్ని వస్తువులు సృష్టించేడు అందులో కొన్ని—

| బ్రహ్మసృష్టి | విశ్వామిత్రసృష్టి |
|---|---|
| నిమ్మ | దానిమ్మ |
| చింత | సీమచింత |
| దబ్బ | నారదబ్బ |
| వేప | కరివేప |
| బీర | నేతిబీర |
| గుమ్మడి | సూరీగుమ్మడి |
| పనస | పంపర పనస |
| నారింజ | బత్తాయి. |
| పొట్ల | పిచ్చుక పొట్ల |
| కొబ్బరి | ఈత |
| తాటి | ఖర్జూర |
| ఆవు | గేదె |
| మేక | గొర్రె |

కూర్పు ; కే. రామకృష్ణమోహన (బందరు)



# తరు:వాత-?

17 వ పేజీలోని

బొమ్మల కథ జవాబు




---

## చక్రం పజిల్

ఫిబ్రవరి సంచికలో వేసిన చక్రం పజిల్ కు సరియైన సమాధానం ఇదుగో:




---

## ఫిబ్రవరి

### బొమ్మల పజిల్ జవాబు

1 బాల 2 పిల్లల 3 పత్రిక. 4 గంగి 5 గోవు 6 పాలు 7 గరిటెడైనను 8 చాలు 9 కడవడైన ఏమి 10 ఖరము 11 పాలు. 12 తల్లి 13 కంటె 14 వేరు 15 దైవంబు లేదు.

వేలకొద్దీ పిల్లలు సరియైన జవాబు పంపేరుగనుక పేర్లు వేయడా స్థలము లేదు. క్షమించండి—పజిలన్నయ్య.




జమ్మి వెంకటరమణయ్య & సన్స్

1/1, ...రోడ్డు, మైలాపూర్, మద్రాసు.




# రేడియో చిట్టిపాపల ప్రోగ్రాం

ప్రతి శనివారము పొద్దున్న 8-30 నుంచి 9 వరకు

[211 మీటర్లు, 41 మీటర్లమీదా వినొచ్చు]

## మార్చి

### 6 వ తేదీ శనివారం

రారండోయ్-పిలుపు; అక్కయ్య దీవెనలు; రాముడు-చందమామ-నాటిక; చిట్టి పొట్టి కథలు; మిరపకాయ కోతలు; ఏదీ ఒకపాట.

### 13 వ తేదీ శనివారం

రారండోయ్-పిలుపు; అక్కయ్య అశీర్వచనాలు; "కీ-కారు" నాటిక; చిట్టి పొట్టి కబుర్లూ: పేనూ-పెసరచేనూ కథ; పద్యాలు:

### 20 వ తేదీ శనివారం

రారండోయ్-పిలుపు; అక్కయ్య దీవెనలు; కబుర్లు; చుక్కలరాజ్యం-నాటిక; బూచాడు కథ; కోతి, ఢంఢాం-పాపకథ; మీామీాపాటలూ కథలూ అవీని.

### 27 వ తేదీ శనివారం

రారండోయ్-పిలుపు; అక్కయ్య ఆశీస్సులు; కబుర్లు; మామిడిపిండెలు-నాటిక; చిట్టిపొట్టి పలుకులు; మిరపకాయ జిలేబి సంభాషణ; అనగాఅనగా కథలు; పాటలూ పద్యాలూ; అవీ ఇవీ.

---

**తెలుసా**

సూర్యుని కిరణములలో ఏడురంగులున్నాయి, ఊదా, నీలము, అకాశరంగు, హరితము, పసుపుపచ్చ, నారంజ, రక్తమురంగులు, "ఊనీ ఆహపనార" అనిగురుతు మాటజ్ఞాపకం వుంచుకుంటే ఏడురంగులూ చెప్పవచ్చును—తెలుసా? ఈశ్వరపు చంద్రశేఖరరావు (విశాఖపట్టణం)

# చిన్నిరాము - చిన్నిసోము

ఉగాది పండక్కి అమ్మ ఏదో అప్పచ్చి అప్పుడే చేసింది. అప్పచ్చిని చూడగానే సోమునోరు వూరింది. అమ్మ అప్పచ్చి ముట్టుకో వద్దంటే సోము ఊరుకుంటాడా? ఒక అప్పచ్చి తీసితిన్నాడు. రాము అమ్మమాటవిని ముట్టుకోలేదు.




సోమునోరు భగ్గునమండి మొత్త్రోఃకున్నాడు. వేడివేడిఅప్పచ్చిలో కారం ఎక్కువగావుంది. సోము నాలికమండి పుండు అయిపోయింది. ఉగాది నాడు అప్పచ్చులు తినలేదు! రామో? బంగారుతండ్రి. ఉగాది అప్పచ్చులన్నీ రామేతింటాడు.

---

## బాలలందరికీ "బాల" ఉగాది జేజేలు

# సిరాబుడ్డీ—కలం—పాళీ




సిరాబుడ్డి:_ఆహా! ఈ పరీక్ష రోజుల్లో నేను ఎంత ఉపయోగం!

కలం:_నేను లేకపోతే నువ్వేం చేయగలవు?

పాళీ:-సరి! సరి! మీ ఇద్దరికన్నా నేను ముఖ్యం. పాళీలేని కలం, గోలీలేని సోడాబుడ్డి ఎందుకూ పనికిరావు!

సిరాబుడ్డి:-సోడాబుడ్డిలో సోడా, సిరాబుడ్డిలో సిరా! సిరాలేకపోతే నువ్వు నీతల బరుకుకోవలసిందే!

కలం:_అసలు నేనులేకపోతే పాళీ నిలవగలదా? సిరాబుడ్డిలో బుడుంగున మునిగిపోవలసిందే!

పాళీ:-నేను మునిగిపోతే నువ్వు మూల కూచోవలసిందే! నాకోసం నువ్వు పుట్టేవుకాని నీకోసం నేనుపుట్టలేదు.

సిరాబుడ్డి:-మీ ఇద్దరూ నాకోసం పుట్టేరు తెలుసా?

రాము:-ఎందుకరా ఈ తగువు? మీ రెండూ మీకోసం పుట్టలేదు. మా బాలలకోసం పుట్టేరు. మీరు ముగ్గురూ కలిస్తేనే మాకు ఆనందం. ఈ పరీక్షరోజుల్లో దెబ్బలాడుకోకండి మీ పుణ్యం వుంటుంది.

---

**తెలుసా?**

పరీక్షల్లో నీవు మంచి దస్తూరి రాస్తే మంచి మార్కులువస్తాయి తెలుసా?

# ఏది నిజం?

తమ్ముడు అవునంటే
అన్నయ్య కాదంటాడు.
తమ్ముడు ఆలోచనలు వేరు.
అన్న ఊహాలు వేరు.

తమ్ముడు అంటాడు:
"కట్టుకున్నది పంచె"
అన్న జవాబు:
"కాదు! భార్య!"
తమ్ముడు:
"చుట్టుకున్నది పాగ"
అన్న:
"కాదు పాపం."
తమ్ముడు:
"ముట్టుకున్నది తల్లి"
అన్న:
"కాదు! మడిబట్ట"
తమ్ముడు:
"పట్టుకున్నది పండు"
అన్న:
"కాదు! దయ్యం!"

రచన: కవికొండల వెంకటరావు




ఆ ఇద్దరు పాపల ఆటలూ, పాటలూ చూచి ఆతల్లి మురిసిపోతోంది.

ఆతల్లి ఆరోగ్యంగా వుండబట్టే అంతచక్కని పిల్లలు పుట్టేరు.

ఆమె ఆరోగ్యానికి ప్రతిరోజూ ఏమిటి పుచ్చుకుంటుందో తెలుసా?

లోధ్ర

కేసరి కుటీరం లిమిటెడ్,

రాయపేట-మదరాసు 14

# బ్రహ్మసృష్టి - విశ్వామిత్రసృష్టి

బాలా! క్రిందటినెల బాలలో బ్రహ్మసృష్టించినవి, విశ్వామిత్రుడు సృష్టించినవి కొన్ని మాటలు నీవు చదివేవుంటావు. ఇదుగో ఇంకా కొన్ని మాటలు.

| బ్రహ్మసృష్టి | విశ్వామిత్రసృష్టి |
|---|---|
| చిట్టెలుక | చుంచెలుక |
| పిల్లి | మానుపిల్లి |
| అడవిపంది | ఊరపంది |
| గాడిద | కంచరగాడిద |
| కోతి | కొండముచ్చు |
| కాకి | మాలకాకి |
| కృష్ణగద్ద | మాలగద్ద |
| మిరప | చీమమిరప |
| మామిడి | జీడిమామిడి |
| కాకర | పొట్టికాకర |
| శనగ | వేరుశనగ |
| పెసలు | పిల్లిపెసలు |
| దొండ | కాకిదొండ |
| జొన్న | మొక్కజొన్న |
| మునగ | నేలమునగ |
| స్వర్గము | త్రిశంకు స్వర్గము |

కూర్పు : ఏ. మహేశ్వరరావు (పలివెల)

పాప  చేప




అనుకుంది. కురూపి అనే చెలికత్తెను పంపింది. కురూపి నిజంగా కురూపే. సగంతోమేసిన అంట తప్పాలాలాగ మొఖం. చీకిపారేసిన తాటికాయలాగ తలకాయ. లొట్టకన్నులు, కాకిముక్కు దొప్పచెవులు, పగలుచూస్తే రాత్రి కలలోకి వస్తుంది. కురూపిని చూడగానే సువర్ణరేఖ నవ్వింది. అప్పుడు వాళ్లిల్లా మాట్లాడుకున్నారు.

కురూపి:—ఎందుకు నవ్వుతావు?

సువర్ణరేఖ:—నీ అందం చూసి. ఓహోహో!!! నీకు శూర్పణఖ, హిడింబి ఏమవుతారు?

కురూపి:—నీకే మవుతారో నాకూ అదే. నువ్వు అందంగా ఉన్నావు గనకనా నన్ను ఎగతాళి చెయ్యడానికి.

సువర్ణరేఖ:—లేనా? నీకళ్లు కనబడటంలేదా!

కురూపి:—అయ్యో! పిచ్చిదానా! నీలాంటి కురూపి ప్రపంచంలో ఉండదు.

దాంతో సువర్ణరేఖకు ఏడుపు వచ్చింది. తాను అందంగా లేనని అనుకొంది. మొఖం చూసుకోడానికి అద్దం లేదుగా! విలోమ చేసిన తంత్రం నెగ్గింది. తన్ను చూసి అసహ్యించుకొంటాడేమో అని మదనుణ్ణి చూడడం మానేసింది సువర్ణరేఖ. మదనుడికి ఇదేమీ అర్థం కాలేదు. చివరకి రహస్యంగా సువర్ణరేఖని కలసి అడిగాడు. సువర్ణరేఖ తన మొఖం చూపించకుండా వెక్కి వెక్కి యేడ్వడం మొదలుపెట్టింది. ఎంత ప్రయత్నించినా ఏడుపు ఆగలేదు. చివరకి నిలదీసి అడిగితే జరిగినదంతా చెప్పింది. "అది మాయపన్నింది. నీవు చాలాఅందమైనదానివే" అని మదనుడు ఎన్నిసార్లు చెప్పినా సువర్ణరేఖ నమ్మ




## కావాలోయ్! కావాలి!

నేస్తాలు కావాలి. ఈడిగువ బాలలకు నేస్తాలు కావాలి. ఉత్తరాలు రాస్తే ప్రత్యుత్తరాలు రాస్తారు. అలాగ నేస్తాలు కట్టండి.

### ముగ్గులు, బొమ్మలు, చిత్రాలు, అల్లికపనులు, లలితకళలు సరదా

వి. కె. పెంచలమ్మ C/o శ్రీ ఎ.ఎస్. పుండరీకాక్షు, 34, కొత్తవీధి, తిరుపతి; శ్రీ కె. గోవిందరావు, కె. శారదమ్మ C/o కె. చన్నరాయప్పగారు, చిలమత్తూరు, హిందుపురం; బిట్రా సూర్యనారాయణ మూర్తి C/o శ్రీ బి. సుబ్బారావు, దంగేరు, ద్రాక్షారామపోస్టు; టి. ఆర్. గోపాల్, 4వఫారం B. T. హైస్కూలు, మదనపల్లి.

### కథలు, గాథలు సరదా

ఎస్. ఆంజనేయులు, III ఫారం, బోర్డుహైస్కూలు, బద్వేల్ (కడప జిల్లా); మల్లవరపు రామసుందరం C/o శ్రీ మ. సదాసివరావు, వకీలు, ఒంగోలు; ఎన్. ప్రకాశరావు, IV A. M. H. స్కూలు, నంద్యాల.





### రాజకీయాలు సరదా

సయ్యద్ బాషా, ఇ. యస్. యల్. సి. యు. యల్. సి.యం. హెచ్. స్కూలు ధవళేశ్వరం; యం. రామరాజు, నందికొట్కూర్; డి. రామలింగస్వామి పట్నాయక్, డి. ఆర్. సి. ఆసుపత్రి, సాలూరు (విశాఖపట్నం జిల్లా); ఎస్. విశ్వనాథమూర్తి, జూనియర్ రెడ్ క్రాస్, రేలంగి.

### హిందీ సరదా

వి. అప్పారావు, 5 వ ఫారం, శ్రీకాకుళం; సున్నం వెంకటరమణ C/o శ్రీ సున్నం సన్యాసిరావుగారు మంగళవారంపేట, రాజమండ్రి.

### చిక్కుప్రశ్నలూ అవీ సరదా

నడింపల్లి సత్యనారాయణరాజు, పెదపుల్లేరు, ఉండిపోస్టు. ఓగేటి లక్ష్మీనరసింహమూర్తి C/o వోగేటి శివరామకృష్ణ. రైలుస్టేషను దగ్గర, తాడేపల్లిగూడెం; ఎం. ఎస్. పద్మనాభరావు. 4వ ఫారం. టి. హెచ్. స్కూలు, మదనపల్లి.

### సినీమా సరదాలు

వి. రామకృష్ణశర్మ, అల్లావలసత్రం, నందికొట్కూరు.

# బొమ్మపజిల్ ఎవరిదీ బొమ్మ?



కళ్లజోళ్లూ
కండువా
ధోవతి
చేతికర్ర
వాచీ
జోళ్లు—
ఇవిమాత్రమే
కనబడుతున్నాయి.
అసలుమనిషేడీ?
ఎవరామనిషి?
పోల్చుకొని,
బొమ్మపూర్తిచేసి
పంపండి.
ఈ పుస్తకంలోనిది
చింపకండి.
ఈబొమ్మనే సరిగా
ఇంకో కాగితంమీద
అచ్చు తీసి,
బొమ్మను పూర్తిచేసి
పంపించండి.
రంగులువేస్తే వేయ
వచ్చును. మీఇష్టం.

ఎవరిబొమ్మ బాగుంటే, అన్నిటికన్నా బాగున్న బొమ్మకు

**5 రూపాయిలు బహుమతి**

ఈపోటీలో పజిలన్నయ్య తీర్పేఖాయము. బొమ్మలు ఏప్రిలు 20 తేదీలోగా మాకు చేరాలి.

"బొమ్మ పజిలన్నయ్య"
"బాల" ఆఫీసు, చెన్నపురి 4.



# రేడియో పిల్లల ఆటవిడుపు ప్రోగ్రాం

[211 మీటర్లు, 31,36 మీటర్లమీదా వినవచ్చు]

[ప్రతి ఆదివారం మధ్యాహ్నం 2-15 నుంచి 3 వరకు]

## ఏప్రిల్

### 4 వ తేదీ ఆదివారం

రారె చిన్ని పిల్లలార - పిలుపుపాట; ఉత్తరాలసంచి; పుట్టినరోజులు; తేనె టీగలరాజ్యం-పాటకథ; తాతయ్య బజారు కెళ్లడం; మీకథలు-పాటలు.

### 11 వ తేదీ ఆదివారం

రారె చిన్ని పిల్లలార - పిలుపుపాట; ఉత్తరాలసంచి; భూతదయ - నాటిక; పుట్టినరోజులు; సూర్యకుటుంబం - పాట కథ; చిక్కు-ప్రశ్నలు; ఇక పోదామా.

### 18 వ తేదీ ఆదివారం.

రారెచిన్ని పిల్లరార - పిలుపుపాట; ఉత్తరాల సంచి; సీతాకల్యాణం-పద్య పఠన-భాస్కర రామాయణం; రాముడు పురుషోత్తముడు - పిల్లలచర్చ; రఘుపతి రాఘవ.

### 25 వ తేదీ ఆదివారం.

రారెచిన్ని పిల్లలార - పిలుపుపాట; ఉత్తరాలసంచి; కొత్తమెంబర్లు; రిప్ వాన్ వింకిల్-నాటకం; పుట్టినరోజులు; ఆశీస్సులు; సెలవుల్లో ఏంచేస్తావు? - పిల్లల వూహలు: ఆటాపాటా చెల్లంగోర్; ఆఖరి పాట.

---

**తెలుసా**

పాములకు చెవులుండవు. వాటి నాలుకచివర గాలితరంగాలను ధ్వని తరంగాలనుకూడా గ్రహించే శక్తిగల నాళములుంటాయి. అందుకనే, పాము మాటిమాటికీ నాలుక బైటికిపెడుతుంది.

—రాజు, కందుకూరి (బందరు)



# చిన్నిరాము-చిన్నిసోము

సోము చెల్లెలూ, రాము చెల్లెలూ ఇద్దరూ రబ్బరు బెలూనులు కొనుక్కున్నారు. సోము, అదిచూచి, ఆ బెలూను తన కిమ్మని బలవంతంగా తన చెల్లాయి చేయినులిమి లాక్కున్నాడు. రాము తన చెల్లాయిని నెమ్మదిగా అడిగి పుచ్చుకున్నాడు.




సోము, బెలూనును గట్టిగా లాగినప్పుడు అది ప్రేలిపోయింది! సోము ఏడుస్తున్నాడు. రాము బెలూను చక్కా ఎగురుతోంది. దానితో రాము, రాముచెల్లీ యిద్దరూ కలిసి హాయిగా ఆడుకున్నారు.

ఈ మాట వినేప్పటికల్లా తండ్రికి బలేకోపం ఒచ్చింది. "ఓరి! దౌర్భాగ్యుడా! నువ్వు నిజంగా ఎందుకు పనికి వస్తావురా ఇల్లా డబ్బు తగలేస్తే! నాలుగు వేళ్లు దగ్గిర పెట్టి వాడి మొహాన్ని పూర్తి లడ్డు పడెయ్యాకపోతే రెండువేళ్ళు ఇల్లా పెట్టి అరలడ్డు ఇయ్యాక పోయేవేం?" అని తిట్టాట్ట కొడుకుని.



పూర్తిలడ్డు



అరలడ్డూ

## పోలికలు



ఆలీబాబా — జాడీ

# జాబిల్లి

పిన్నారి పొన్నారి, చిన్ని జాబిల్లిరా
అదిగదిగో, మేఘాల నోదిగి దాగెనురా !

చొక్కమా చుక్కలకు, సొగసైన దొరరా
అదిగదిగో మేఘాల, నోదిగి దాగెనురా !

దొంగలకు గొంగయా, చెంగల్వ రాజురా
అదిగదిగో మేఘాల, నోదిగిదాగెనురా!

చల్లనీ కిరణాల,: సౌఖ్యమిడు ఱేణిరా
అదిగదిగో మేఘాల, లొదిగిదాగెనురా !

సంతోష మిచ్చేటి, చంద్రబింబంబురా
అదిగదిగో మేఘాల, నోదిగిదాగెనురా !

కప్పురపు కాంతితో, గ్రాలు జాబిల్లిరా
అదిగదిగో మేఘాల, నోదిగిదాగెనురా !

రచన:- పోలాకి సత్యనారాయణమూర్తి
(నరసన్నపేట)

---

## పోలికలు



పులి — కలి

# చిత్రాలోయ్! చిత్రాలు!



చిత్రకారులు, అంటే బొమ్మలు రాసేవాళ్లు రంగులు అన్నీ సరిచూచుకొని, పైబొమ్మలోలాంటి కోడిగుడ్డు ఆకారంగల బల్లమీద రంగుల ముద్దలు పెడతారు. ఆరంగులను—కుంచెతో కొంచెం కొంచెం—తీసి, చిత్రాలు రాస్తూవుంటారు.

ఈపైన బల్లమీద ఎన్నోరంగులు ముద్దలు ముద్దలుగా వున్నాయి. అయితే ఆముద్దల్లో అనేకబొమ్మలు దాక్కొనివున్నాయి. వాటిని కనిపెట్టు!

---

**తెలుసా**

మదరాసులో తెనుగుపిల్లలకు తెనుగునేర్పే బడులు చాలాతక్కువగా వున్నాయి. కొన్ని కొన్ని బడులలో తెనుగు అసలికేలేకుండా తీసేస్తున్నారు తెలుసా?

# అంట్రుల్లా!




మొద్దబ్బాయికి పరీక్షలయిపోయాయి. ఏలాగో అలాగ ఆపరీక్ష గండం గడిచిపోయింది. ఇంక తన ఇష్టంవచ్చినట్టు ఆడుకోవచ్చును.

మన మొద్దబ్బాయికి చదువులో సున్నా అయినా కొంటెపనులలో ఫస్టు.

అదుగో చూడు ఏంచేశాడో! సబ్బు బుడగలు ఊదుతున్నాడు. ఆ సబ్బు బుడగల్ని పేల్చడానికి అప్పన్న మొదటి బొమ్మలో చూస్తున్నాడు. రెండో బొమ్మలో ఆ బుడగను తన చేతులతో తట్టి పేల్చేశాడు!

మూడో బొమ్మలో చూడు! ఆ చేతులు రెండూ అంటుకుపోయి, విడతీస్తేరావు!

“అయ్యో! ఇదేమిటి?” అని కేకలేశాడు అప్పన్న.

“అది సబ్బునీటి బుడగ కాదోయ్! అది జిగురు బుడగ” అని మొద్దబ్బాయి నవ్వుతూ అన్నాడు.

# లల్లీ-లల్లూ కథ

రచన:
నూరిశెట్టి
సాంబశివరావ్ బాబ్జీ

అనగా అనగా 'లల్లీ' 'లల్లూ' అనే యిద్దరు పిల్లలుండేవారు. వాళ్లిద్దరూ అక్కా-తమ్ముడూను. లల్లీఅంటే పూర్తిపేరు లజ్జావతీ అన్నమాట. లల్లూకి పూర్తిపేరు లాల్‌చంద్. వాళ్లమ్మ చచ్చిపోయింది. అంచేత పాపం వాళ్లెప్పుడూ యేడుస్తూనేవుంటారు.

ఇలా వుండగా ఒకనాడేమయిందో తెలుసా?- సూర్యుడు తన మేఘాల పరుపుమీదనించి యింకా లేవకమునుపే వాళ్లిద్దరూ యింటినించి బయల్దేరి యెక్కడికో వెళ్లిపోయారు. అలా వెళ్తూ వెళ్తూ చాలాదూరం నడిచిపోయారు.

ఆ యిద్దరుపిల్లలూ యిల్లొదిలి యెప్పుడూ యింతదూరం వెళ్లిపోలేదు. అంచేత యిద్దరూ భయంపడ్డారు. లల్లీబెంగ యింక చెప్పనే అక్కరలేదు. లల్లూ మాత్రం దార్లో నవ్వుతాలాడటం, గానా భజానా ప్రారంభించటం, యిలాగే కాలం గడిపాడు. ఎందుకంటే అతను మగాడు. మగాడికెప్పుడూ భయం వుండగూడదు తెలుసా?- ఓవేళ భయంపడ్డా దాన్నిలోపలే దాచిపెట్టుకోవాలి. ఎవర్తోనూ పైకిచెప్పగూడదు. ఇలాగే ఆలోచించి లల్లూ లోపలభయపడ్తున్నా పైకిమాత్రం నవ్వుతూన్నట్టూ- పాడుతూన్నట్టూ- ఉండటం మొదలెట్టాడు.

సూర్యుడు చాలాయెత్తుదాకా వచ్చేశాడు. రోడ్డుమీద ధూళి యెడతెరిపి లేకుండా యెగురుకొస్తోంది. అంతేకాకుండా కొంచం సేపటికి లల్లూ . యెడంచేతివేపు ఓసన్నని కాలిబాటని చూసి, "లల్లీ, లల్లీ, పద, యీదారంట పోదాం. ఈ దోవని వెళ్తే నీడొచ్చే చెట్లుగూడా వున్నట్టున్నాయ్" అన్నాడు.

ఆఖరికి లల్లూ ఆలోచించుకున్నట్టే అయింది. మరి కొంచం దూరం వెళ్లేటప్పటికీ వాళ్లకి మంచి పచ్చనిచెట్లూ- బాగా దట్టంగా నీడనిచ్చే చెట్లూ- దొరికాయ్. దాంతో వాళ్లిద్దరూ యింకా

టూ వుంటాయ్. అక్కడుండే వాళ్లు ఒక్కపూపున ఛంగ్ మని యెగిరెగిరి ఆ పువ్వులమీద గెంతి సరదా తీరిపోయేట్టు చక్కా ఆడుకుంటూ వుంటారు. బాగుందిగదూ యీ పట్నం?

యీ గమ్మత్తులన్నీ చూస్తూ చూస్తుండగానే పగలు గడిచిపోయింది.

"నాకు చాలా ఆకలేస్తుందక్కా" అన్నాడు లల్లూ.

"నాకూ ఆకలిగానేవుందిలల్లూ, పద, దగ్గిరేదేనా దుకాణముందేంటో చూద్దాం. అంది లల్లీ.

వాళ్లలా దుకాణం దగ్గిరి కెళ్లే సరికి లోపల్నుంచి యెర్రగావుండే దేవత రంగురంగుల చీరెలు కట్టుకుని రెక్కలాడించుకుంటూ పైకొచ్చి,- "యేం, యేం కావాలి?" అంటూ అడిగింది.

కొట్లో మామిడిపళ్లూ, నారింజపళ్లూ, రేగుపళ్లూ, కుప్పలు కుప్పలుగా పడున్నాయ్. లల్లూ అవన్నీ చూసి ఉబలాటంతో,- "అరటిపళ్లూ, ద్రాక్షపళ్లూ, నారింజపళ్లూ, మామిడిపళ్లూ అన్నీ కావాలి" అన్నాడు.



రెడ్డిస్య రెడ్డి సానస్య
నాశనం బుడనాశనం"

అప్పుడు రెడ్డి అతడి కాళ్ల మీదపడి "అయ్యో! నేనూ, నా భార్యా చనిపోవలసిందేనా! దీనికి పరిహారం లేదా" అని ఏడుస్తూ అడిగాడు. అప్పుడు బ్రాహ్మణుడు "ఏడవకు రెడ్డీ. నాచేతనైంది నేచేస్తాను. ఇదిగో పరిహారం కిందేఉంది." అని ఇలా చెప్పాడు:-

"పీడస్య పరిహారస్య
వెయ్యి బ్రాహ్మణ సంతర్పణం
సువర్ణ కుక్కస్య దానస్య
ఉత్తమోత్తమ బ్రాహ్మణాం."

అంటే — ఈ పీడ పరిహారానికి వెయ్యిమంది బ్రాహ్మణులకు సంతర్పణ చేసి, ఒక బంగారంతో చేసిన కుక్కను ఉత్తమ బ్రాహ్మణునకు ఇవ్వవలెను-అని వుంది.

పాపం ఆ రెడ్డి యీ మాటలునమ్ముకొని అన్నీ సిద్ధంచేయించాడు ఆమర్నాడు రెడ్డి దంపతులు పీటలమీద కూర్చున్నారు. మనకల్లబొల్లి బ్రాహ్మణుడు ఇలామంత్రాలు చదివాడు:

"కట్టెయిస్వాహా! కంపాయి
స్వాహా!
చెత్తాయిస్వాహా! చెంబూయి
స్వాహా!"

ఇలా ఆ బ్రాహ్మడు చదువుతుండగా ఇంకో బ్రాహ్మడు—ఈ బ్రాహ్మడికి మంత్రాలన్నీ వొచ్చును—ఈ బ్రాహ్మడు ఆశ్చర్యపోయి: "ఏమయ్యా! ఇదేమిటి యీ స్వాహాలు!" అని అడిగాడు.

అప్పుడు మొదటి బ్రాహ్మడు వెంటనే—"ఇద్దరికీ చెరిసగాయి స్వాహా"—అని చెప్పి వూరుకోమని సంజ్ఞచేశాడు.

సరే, సంతర్పణ, బంగారం కుక్క దానం అన్నీ జరిగాయి. మన పిసనారి రెడ్డికి ముచ్చటగా మూడు నాలుగు సంచుల రూపాయిలు వదిలి పోయాయి.



# రంగుల పోటీ

బాలా! ఈబొమ్మను సరిగా యిలాగే వేరేకాగితంమీద రాసి, దానికి చక్కని రంగులువేసి పంపించు.



ఎవరి బొమ్మబాగుంటే, అన్నిటికన్నా బాగున్నబొమ్మకు

**5 రూపాయిలు బహుమతి.**

ఈ పోటీలో పోటీలన్నయ్యతీర్పే ఖాయము. బొమ్మలు మేనెల 25 తేదీలోపుగా మాకందాలి.

బాలన్నయ్య,
'బాల' ఆఫీసు, మదరాసు 4.



# చిన్నిరాము-చిన్నిసోము

[illegible] చిన్నిసోముకి, ఎండాకాలం సెలవుల్లో. 'బాల' బైండుసంపుటి చదవాలని బుద్ధిపుట్టింది. ఆపుస్తకం ఎత్తుగా పుస్తకాలగూట్లోవుంది. అందదు. అయినా సోము, ఒక కుర్చీపైనిఎక్కి పుస్తకం తీయబోయాడు. కుర్చీజారి, ధభీమని కిందపడ్డాడు.




రాము అలాకాదు. అమ్మనిపిలిచి, "అమ్మా! పుస్తకం నాకు అండదు, నువ్వు తీసియియ్యి" అని అడిగాడు. అమ్మ ఆపుస్తకం తీసి ఇచ్చింది. రాము హాయిగా "బాల" చదువుకుంటున్నాడు.

## కవల పిల్లలు!




బాల: తాతా! నీపుట్టినరోజూ నాపుట్టినరోజూ ఈవేళేగా! మరి మనమిద్దరం కవల పిల్లలం ఔతాంకదూ


# WEST END & FAVRE LEUBA WATCHES

**From Rs. 130 to Rs 145**

OTHER VARIETIES








R. G. 5½ Tanoeu & Rect. 15 Jewels Rs. 75 for ladies

**English make Smith "12 Round clock 8 Days Winding.**
**Non-striking Rs. 120.**
**Striking hours and half hours } Rs. 130.**

R. G. 7¾ Curvex and Rectangular 15 Jewels Rs. 75 for Gents

**Watches guaranteed for 10 years and Clocks for 20 years.**

***All orders to accompany with 25% of value as advance.***

RIZVON & BROS.,—217, China Bazar, G. T., Madras

# నల్లలాగు - తెల్లలాగు



నల్లలాగు ఫీటు

"నల్లలాగు" "తెల్లలాగు" అని ఇద్దరు కుర్రాళ్లు వున్నారు. తెల్లలాగు గొప్ప పిసినిగొట్టు. ఎవ్వరికీ ఒక్క దమ్మిడి అయినా ఇవ్వడు. కాని, తన లాగు జేబులో ఎప్పుడూ డబ్బులు వుంటాయి.



తెల్లలాగు ప్రయత్నం

నల్లలాగు చాలా పెంకి పిల్లాడు. తెల్లలాగు జేబులోని డబ్బులు ఎలాగైనా లాగేద్దామని ఒక ఉపాయం అలోచించాడు.



డబ్బులు పడడం

"ఓయ్ తెల్లలాగూ! నేను ఒక సర్కస్ ఫీట్ చేస్తాను. నువ్వు చెయ్యగలవా? నువ్వు చేస్తే నీకు ఒక రూపాయి బహుమానం ఇస్తాను." అని మొదటి బొమ్మలోలాగ కాళ్లు పైకి లేవనెత్తి చేతులమీద నిలుచునే ఫీటుచేశాడు.



తెల్లలాగు, తనకు రూపాయి బహుమానం వస్తుందని ఆశతో, తానుకూడా ఆ ఫీటు చేశాడు. కాళ్లు పైకిలేవగానే, లాగుజేబులోవున్న డబ్బులుజారి, కిందపడిపోయాయి! నల్లలాగు ఆ డబ్బులు పట్టుకొని పారిపోయాడు.

లాటం మరింత యెక్కువయింది. ఆగవోయ్ ఆగవోయ్ భూతమా, నీపని పట్టిస్తానుండు. ఇవాళ నాతడాఖా చూపిస్తా. నా పెట్లో పెట్టి మూసేస్తాలే. ఖబడ్దార్ అంటూ రాము తన చేతిని సీధాగా కుండలోపల పెట్టాడు పట్టుకోవాలని. లోపల ఉడుకుతూన్న వేడినీట్లో పెట్టగానే, చెయ్యంతా కాలిపోయింది. రాము తుళిక్కిపడి టపీమని ఒక్కసారిగా గట్టిగా అరిచాడు "అమ్మయ్యో, భూతం, భూతం" అంటూ.



ఇంతట్లోకి ఆ అరుపులు విని రాము మామయ్య గబగబా పరుగెత్తుకొచ్చి బొబ్బలెక్కిపోయిన రాము చేతిని చూసి చటుక్కున యేదో మందురాసి కట్టుకట్టాడు అప్పటికి రాము మనసు కాస్త కుదుట బడింది. మామయ్యా రాము వేపుచూసి "యెక్కడుందిరా భూతం?" అంటూ అడిగాడు.

రాము బెదిరిపోతూ అన్నం కుండవేపు చూపించి సైగచేశాడు.

"నీ కెలా తెలిసిందిరా?" అన్నాడు మామయ్య. "ఆ కుండ పైనున్న పళ్లెం గెంతువేస్తుంది మరి."

అదివిని మామయ్య ఫక్కున నవ్వి, "ఓరి నీ ఇల్లు బంగారం కానూ! అది నీటి యావిరివల్ల క్రిందికీ, పైకీ, ఆడుతుందిరా" అన్నాడు కాతర్లేనట్టు.

"ఆవిరంటే యేమిటి మామయ్యా?" అని అడిగాడు రాము మళ్లీ.

"అదేరా, చూశావా, పొగ పైకి తోస్తుందిగా అదే" అన్నాడు మామయ్య.

అయినా యింతటితోనే నమ్మఘటంకాదు రాము. మళ్లీ అడిగాడు. "అబ్బా, ఆవిరంటే దానికింత బలవుంటుందీ!"

"ఇంతే అనుకున్నావేమిటి? నీటి ఆవిరి బలంతో పెద్ద రైలు బళ్లే నడుస్తున్నాయ్, తెలుసునా?

"ఆహాయ్ మనం మొన్న

రాజమండ్రీ వెళ్లాంగదూ. పెద్ద రైలుబండీ అదేనా ?"

"ఆఁ అదే, అదే."

"అయితే మరీ అది యెలా వెళ్తుందీ ?"

"రైలుబండి ముందుని యింజను వుంటుంది. ఆ యింజనుకి పెద్ద గుండ్రటి కడుపుంటుంది. దాంట్లో నిండా నీళ్లుంటాయ్. ఆ నీళ్లని ఒక పక్కనించి అగ్గితో మరగ బెడ్తూంటారు. సరే, దాంతో ఆ నీళ్లు ఆవిరి కడ్తుంది. అన్నంకుండ మీద ఆవిరివల్ల దానిపైని మూత యెలాగెంతు వేసుకుంటూ పైకి యెగుర్తుందో అదే మోస్తరుగా యీ ఆవిరితో యింజను చక్రాలు ముందుకెళ్తాయి."

"భలే బావుంది మామయ్యా. అయితే ఎవరు చేశారీ రైలు బండీని ?"

"స్టీఫెన్‌సన్ అనే ఓదొర"

"యెవరతను ?"

"ఒక బీద కూలివాడి కొడుకు. వాళ్లనాన్న యినప గనిలో పని చేస్తుండేవాట్ట. ఆ సొరంగంలాంటి గనిలోకి యెప్పుడూ నీరు ముంచుకొస్తూండేదట. దాన్ని పైకి తియ్యటం కోసమని ఆవిరితోనే నడిచే ఒక పంపు వుండేదిట. స్టీఫెన్‌సన్ యీ పంపుదగ్గిరే పని చేసేవాట్ట. అంచేతనే అక్కడ ఆవిరికింత శక్తివుందీ అన్న సంగతి నేర్చుకున్నాడతను"

రాము చాలా శ్రద్ధగా వింటున్నాడిదంతా. మళ్లీ అడిగాడు ఆరాటంతో, "మరి తర్వాత ?"

"తర్వాతింకేముందీ? ఓమాటు బొగ్గంతటినీ పూర్తిగా గనిలోంచి ఓడలరేవుకి చేర్చవలిసొచ్చింది. మామూలు బళ్లమీద యెంతకని మోసుకెళ్తారు. అంచేత స్టీఫెన్‌సన్ కొంతమంది కూలీల్ని సాయం తీసుకుని చిన్న యింజన్ తయారుచేసి, రైలు పట్టాలువేసి బొగ్గుని దానిపైని పంపించాడు. అది చూసి అంతా ఆశ్చర్యపడిపోయారు. దాంతో స్టీఫెన్‌సన్ పేరు మారు మ్రోగింది. అంత వరకూ అతణ్ని వెటకారించే వాళ్లంతా ఇంక పొగడటం మొదలెట్టారు. మొట్టమొదట అతను 'రాకెట్' అనే యింజను తయారు చేశాడు. ఇంకేముందీ? మర్నాటి నుంచీ యెటుచూసినా రైలుబళ్లమయమే"




## ఆఫీసు

సోము: నాన్నగారూ! నన్నెందుకు పిలిచారూ? నేను ఆఫీసుకి వెళ్లాలి!

తండ్రి: ఏ ఆఫీసుకిరా? అప్పుడే, నాకు తెలియకుండా ఉద్యోగంలో ప్రవేశించావూ?

సోము: కాదండి. పోస్టాఫీసుకి.

సుభాస్ బోస్ బాలసంఘం (వాల్తేరు)

## ఎవరిది?

ఒకరు: ఈఆవు, ఈదూడ ఎవరివి?

కొంటెకిష్టయ్య: ఈ ఆవు తన యజమానిది; ఈ దూడ ఆ ఆవుది.

మెలిగిరి శ్రీనివాసమూర్తి (పెనుకొండ)

## పశువు

మేష్టారు: ఒరేయ్ రామూ! ఏమిటా అల్లరి.

రాము: నేను కాదండి మేష్టారు! ఈ సోము నన్ను పొడుస్తున్నాడండీ!

మేష్టారు: ఏమిరా సోమూ! నువ్వేమైనా పశువివా పొడవటానికి!

సోము: లేదుసార్! చేత్తో పొడిచానండి.

సంపాదన: సి. హెచ్. సూరిబాబు (వంగోలు)

---

మిష్టర్ బోండాం!




లావుగా కొవ్వుబలిసి వున్నవాళ్లు విచూస్తే సున్నితమైనకుర్చీలు గజగజవణుకుతాయి!

బూకరించె యిల్లాలు
తోకలెత్తె నెలుకలు
దారిలేదు ఇల్లాలికి
మారులేదు ఎలుకలకు

* * *

హెచ్చిపోయె ఎలుక్కదాడి
ముచ్చెమటలు యిల్లాలికి
గట్టిరేకు తెప్పించెను
పుట్టించెను ఎలుకలబోను

* * *

పొంగిపోయె యిల్లాలు
లొంగిరావె ఈ ఎలుకలు!
తొంగిచూచె నొక ఎలుక
చెంగుమనియె నొక ఎలుక

మానలేదు ఎలుకదాడి
బోనుమీద ఎలుకదాడి
ఎందు లేని ఎలుకలివి
సందీయని ఎలుకలివి.



అంతబోను దొర్లించెను
అంతులేని ఎలుకదాడి
పాడుపడిన ఎలుకబోను
గోడక్రింద కానపడెను.

## పోలికలు






రచన : వెంకటాచలపతి

**1**

కలదొక నగరం
కాలవ ఒడ్డున.
అందలిజనులు
చిందులుత్రొక్కార్
ఏమిచేయుటకు
ఏమీతోచక.

**2**

## కారణం?

ఎలుకలు ఎలుకలు
ఎక్కడచూచిన
ఎలకలె, ఎలకలె!
వాటి అల్లరి
వాటి అఘాత్యము
వాటి చేతలు
వాటి అడావడి
చెప్పగ మనకు
చేతకాదు సుమ!

## అవి

ధాన్యపురాసులు
దగ్ధంచేశాయ్,
అన్నపుగిన్నెలు
సున్నంచేశాయ్,
బుట్టలకూరలు
బొర్లించేశాయ్,
పచ్చడిజాడీల్
పచ్చడిచేశాయ్,
తొట్టెలపాపల
దొర్లించేశాయ్,
పిల్లుల పట్టుకు
నల్లుల చేశాయ్.
కుక్కల కొరికి
ముక్కలు చేశాయ్

బడబడ బడబడ
ఒకటే బడబడ
కిచకిచ కిచకిచ
ఒకటే కిచకిచ.
ఎలుకలు పెట్టిన
చిలిపి బాధలకు
తట్టుకొ లేక
తబ్బిబ్బగుచూ
ఊళ్లో జనము
ఉరకలు వేస్తూ,
గ్రామ కచేరికి
పరుగులు తీశార్.

**3**

గ్రామ పంచాయితీ
గ్రామ పెద్దలూ
గ్రామ మునసబు
గ్రామ కరణము
కంగార్పడుతూ
గంతులు వేశార్.
ఊరిపెద్ద అన్నాడు:
"ఎందుకు మీరు
ఇట్లా వచ్చార్?
తిండీ మానీ
తిప్పలు మాని,
నిద్దర మాని
నిప్పులు మానీ,
అహర్నిశలు
అదేపనిగ మేం
కూర్చో లేదా,
కూర్చో లేదా?"

* * *




ముందుకు సాగుచు
పరుగు పరుగున,
కాలవ ఒడ్డుకు
కడకు చేరిరి.
ఎలుకలు మిన్నూ
మన్నూ చూడక
కాలవలోపడి
కొట్టుకు పోయాయ్!

* * *

బాకా మనిషి
పెద్దల చూచి,
"అయ్యా, పోతాం,
వెయ్యార్లియ్యి.
ఎలకబాధ మరి
ఎన్నడు రాదు."
గ్రామ మునసబు
గ్రామ పెద్దలు
గడ్డంమీద
కరము నుంచుకుని,
"వెయ్యార్లా,
పెయ్యార్లా?
మాతో బాటే
మానెడు తిను,
రూకో పోకో,
తీసుకు పోవోయ్.
వెయ్యార్లేవు
పెయ్యార్లేవు"

## 5

బాకామనిషికి
కోపంవచ్చె.
"అయ్యా నువ్వు
అన్నది యియ్యి.
లేకపోతేనే
బాకా ఊత్తా.
బాకా ఊదితె
భద్రం సుండీ!"
గ్రామ కరణము
తారా జువ్వయి,
"బాకా ఊత్తా?
బాకే ఊదు!
బాకా ఊదుచు
భయపెడుతావా?
చచ్చిన ఎలకలు
చావనె చచ్చినై!
పొట్టబద్దలై
పోయే వరకు
బాకా ఊదుకో!
బాకా ఊదితే,
భయమా, మాకు
బెదురా మాకు?"

## 6

మళ్లా వీధికి
మళ్లెను తాత,
బాకా నోటను
పెట్టి ఊదెను,
చిత్ర విచిత్రపు
శబ్దాల్ కొన్ని
బాకా చెవిని
పడిన యంతనే
ఊళ్లో పిల్లలు

తెల్లపు తెల్లగ
పకపక పకపక
పగల నవ్వుతూ,
వంక జుత్తుల
వయ్యారంతో,
గులాబి బుగ్గల
మొలక నవ్వుతో,
చిన్ని పాదముల
నాట్యం చేస్తూ,
బుల్లి నోరుల
పాటల పాడుతు,
ధాన్యం తినుటకు
తటాలున వచ్చే
బాతు పిల్లలుగ
బకబక లాడుతు,
బాకామనిషితో
ప్రయాణమైరి.
ప్రయాణమైన
ప్రియబాలలను,
తల్లి దండ్రులు
తెలతెల బోతూ,
కరగి పోసిన
కంచు బొమ్మలై,
నోటి వెంబడిని
మాటలురాక
నిలబడి పోయిరి
కలవర బడుతు.
బాల బాలికల్తో



బాకామనిషి
పరుగు పరుగున
పట్నం దాటి,
కొండల మార్గం
కొసకు పట్టెను.
నిలువు నీరయి
నిలవడి యున్న,
మాటలు లేక
మాన్పడియున్న,
ఊరి పెద్దలు
"ఊ ?" అనుసరికి,
కొండలో తెరచెను
వెండి ద్వారము,
బాకామనిషితో

బాల బాలికలు
ప్రవేశించిరి
పకపకలాడుచు,
ద్వారం వెంటనె
'ధన్' మని మూసె.

* * *

బాలా, ఎన్నడు
బాకా వానితో
సరసా లాడకు
విరసమవును సుమ !
ఇవ్వవలసినది
ఇచ్చివేయు సుమ !
అన్న మాటను
ఆడితప్పకుమ !

["ఆటపాట"లనుంచి]




రాము, వేణు, సీను, వెంకు పరీక్ష ప్యాసయి నారు.

సోము పరీక్ష పోయింది.

●

రాము, వేణు, సీను, వెంకు దర్జాగా ఫస్టుఫారం లోకి వెళ్తున్నారు.

●

సోమో? అదుగో పాపం ఏడుస్తూ తిరిగి 5 దో క్లాసుకే వెళ్తున్నాడు.

రాము, వేణు, సీను, వెంకు అందరూ కష్టపడి శ్రద్ధగా, బుద్ధిగా చదివారు.

సోము, సరిగ్గా చదవక తిరిగాడు.

రాము ప్యాసు, సోము ఫెయిలు!

## రాము సంతోషం

రాము పరీక్ష ప్యాస యాడు. బలేసంతోషం. అదుగో నవ్వుతున్నాడు.

★

సోము ఏడుపు

సోము పరీక్ష పోయింది! బహువిచారం. అదుగో సోము ఏడుస్తున్నాడు.




Phone No. 3189 Grams: PERMANANCY, Madras

# కృష్ణవేణి సిరాలు




ఉల్లమలరఁజేయు నల్లఁదనమునందు,
పరుగుతరుగులేని పాఱుఁదలను.
ఎదకు నింపుఁగూర్చు కృష్ణవేణిసిరాలు,
పోదలు కృష్ణవేణి నదినిబోలి.

## కృష్ణవేణి సిరాలు

స్టేషనరీవర్తకు లందరివద్దను దొరకును.

మద్రాసు, దక్షిణ జిల్లాలకు ఏజెంట్లు :

## శ్రీ సి. ఆర్. తిరుమల్ ప్రాడ్

141, గోవిందప్పనాయకన్ వీధి-మద్రాసు 1.




రచన : నూరంపూడి భాస్కరరావు ఎం. ఏ.

ఎక్కడో దూరాన, నీలాకాశపు తీరాన ఒక కొండ ఉంది. ఆ కొండచుట్టూ ఆకు పచ్చని మైదానం ఉంది. మైదానం వెనక ఒక దట్టమైన అడవి ఉంది. ఆ అడవి కొనని ఒక యేరుంది. ఆ యేటి ఒడ్డున ఒక ఊరుంది. ఆ ఊరులో పది పూరి కొంపలూ పాతికమంది గొల్లకాపులూ ఉన్నారు. సుబ్బన్నకి యాభై గొఱ్ఱెలూ ఒక కూతురూ ఉన్నారు. కూతురు 12 ఏండ్లు. పేరు గోమతి.

గోమతి రోజూ ఉదయాన్నే లేచి చల్ది కుడిచేది. గబగబా గొఱ్ఱెల పాకలోకి పోయేది. గొఱ్ఱెలని విప్పేది. వాళ్ల బావ రత్తయ్య పాలుపితికిన తరువాత గొఱ్ఱెపిల్లలని విప్పేయడంవల్ల అప్పటికి అవి పాలు కుడుచుకుంటూ ఉండేవి. ఒక్కొక్క గొఱ్ఱెపిల్లనీ పేరుపెట్టి పిలుచుకుంటూ, గొఱ్ఱెలన్నిటినీ విప్పాకొని తోలుకుంటూ పోయేది.

గోమతికి ఆటలూ పాటలూ చాలా ఇష్టం. ఆడుకుంటూ పాడుకుంటూ గోమతి ముందు నడుస్తుంటే గొఱ్ఱెలన్నీ పరుగులెత్తుకుంటూ ఆమె వెనకాలే వచ్చేవి. గోమతి పాట పాడుతూంటే మామిడికొమ్మలు తలలూగించేవి. గోమతి పాడుతూ ఉంటే యెఱ్ఱటి సూర్యుడు మరింత యెఱ్ఱగా అయేవాడు. నేలమీద పచ్చిక అంగుళమెత్తు యెక్కువ పెరిగేది. మైదానం మధ్యనున్న కొండ నున్నగా అయిపోయేది. చుట్టూ ఉన్న చెట్లు దట్టంగా ఉన్నా




మీదికెక్కింది. పాట అంతటా కమ్ముకుంది. అందుకే అన్ని దిక్కులూ వెతికారు వాళ్లు. అయినా గంధర్వ కన్య కనబడలేదు వాళ్లకి.

వాళ్లకి చాలా ఆనందం కలిగింది. అలాటి ఆనందం యెప్పుడూ యెరగరు. వాళ్లు దొంగిలించిన వెయ్యి రూపాయల కన్న ఈ ఆనందమే యెంతో బాగుంది. అలాగే చూస్తూ ఉండి పోయారు.

పాట అంత కంతకు దట్టమైంది. పాట అంత కంతకు దగ్గరైంది. మెల్లిగా చల్లగా చెట్ల మధ్యనుంచీ ఒక అమ్మాయి కనపడింది. వెనక గొర్రెలు ఒకదాన్నొకటి సంతోషంగా బలంగా ఒత్తుకుంటూ, గెంతుకుంటూ వస్తున్నాయి. ఆమె పాట గాలిలాగా గాలిలో అలుముకుంటే, ఆ కెరటాలలో పక్షులు ఉయ్యాలలూగుతున్నాయి.

కొండ మీదనుంచి దూకుతూన్న సెలయేరులా ఆమె పెదవుల సందునుంచి పాటవినిపిస్తోంది. గుడిలో గంటలా ఆ అమ్మాయి కంఠం మోగుతోంది.

దొంగలెందుకో కలవరపడ్డారు. దొంగలెందుకో గబగబా ముందుకి నడచారు.

# పొట్టివాడికి పుట్టెడు బుద్ధులు



పొట్టివాడికి పుట్టెడు బుద్ధులు. ఇదుగో చూడు ఈ పొట్టివాడు కుడిచేత్తో కత్తిర పట్టుకొన్నాడు. నల్లటి కాగితం తెచ్చాడు. ఆ కాగితంలోనుంచి వంకరటింకరగా ఒక కాగితం ముక్క కత్తిరించాడు. తరువాత జిగురు సీసా తెచ్చి ఆ కాగితం ముక్కకి జిగురు రాశాడు. కిటికీ అద్దానికి ఆ నల్లటి కాగితం ముక్కని అంటించాడు. ఏమీ ఎరగనట్టు మన పొట్టివాడు ఆ కిటికీ దగ్గరే నిలుచొని రబ్బరు బంతి ఆడుతున్నాడు.




ఇంతలో నాన్న వచ్చాడు. కిటికీ అద్దం వేపు చూచాడు. తెల్లటి అద్దం మధ్య నల్లగా వుండడం చూచాడు! "అయ్యో! అద్దం ముక్క విరిచేశావా!" అని పొట్టివాడిని కోప్పడ్డాడు.



"లేదు నాన్నా! ఇది కాగితం ముక్క. నిన్ను గమ్మత్తు చేయడానికి అలా అంటించాను" అన్నాడు పొట్టివాడు!



వరకు గలదు. వీరి జట్ల పేర్లు హంస, కోడి పుంజు మొ॥ నవి.

## 3 జంతువు జట్లు

ఇందు 3, 4 తరగతుల బాలురు గలరు. వీరి యెత్తు 4 అ 2 అం॥ మొదలు 4 అ 6 అం॥ వరకు గలదు. సింహాము, పెద్ద పులి మొదలైనవి ఈ జట్ల పేర్లు.

## 4 యుద్ధ పరికరముల జట్లు

ఇందు 5, 6, 7 తరగతులలోని బాలురు గలరు. వీరియెత్తు 4 అ 6 అం॥ మొదలు 5 అ॥ ఎత్తు వరకు గలదు. బాంబులు, టాంకులు మొదలైన పేర్లు ఈ జట్లకు ఈయబడినవి.

ఈ ఆటల పండుగలో ఒకే రకపు బాలికల జట్లుగూడ పాల్గొన్నారు. వారి ఆటలు వేరు.

మొదట పువ్వుల జట్టునకు అనుకూలమైన కొన్ని ఆటలను, వాటి నాడించు విధానమును ఈ క్రింద పొందుపఱచితిని.

## 1 గూడ్సు ఇంజను

బాలురు వృత్తాకారములో కుడి వైపునకు తిరిగి యుందురు. ఈల వేయగానే వారు క్రుంగి, చేతులను ముందునకుచాచి, 'కూ' యని ఇంజను కూతను కూసి, రెండు చేతులను ఒకే పర్యాయము వెనుకకు లాగుకొని ముందునకు చాచుచు 'జుఫ్,



జుఫ్' అను శబ్దమును చేయుచు నెమ్మదిగా ముందునకు నడువవలెను. అట్లు చేయునప్పుడు పైకి లేవరాదు. తిరుగ ఈల వేయగానే బాలురు వృత్తాకారములో నిలబడవలెను.

## 2 మెయిలు ఇంజను

పై విధముగ బాలురు వృత్తాకారములోనుండి ఈల వేయ

గానే క్రుంగి, చేతులను ముందు వరకు చాచి, 'కో' యను కూత కూసి, రెండు చేతులను ఒకే పర్యాయము ముందునకు చాచుట, వెనుకకు లాగుకొనుట వేగముగా చేయుచు, 'జుప్, జుప్, జుప్' అను శబ్దములను వేగముగా అనుట, నెమ్మదిగా నడచుటకు బదులు వేగముగా నడచుట మొదలగు మార్పులతో అనుసరించి తిరుగ ఈల వేయగానే బాలురు వృత్తాకారములో నిలబడవలెను.

## 3 బాతు నడక

బాలురు పైవిధముగానే వృత్తాకారములోనుండి ఈల వేయగానే



కాలి మడమలు పైకెత్తి, రెండు చేతులను నడుమునకు చేర్చి కూర్చుని బాతుచేయు శబ్దము 'క్వాక్ క్వాక్' అను శబ్దమును చేయుచు ముందునకు నడువవలెను. అట్లు చేయునప్పుడు నడుము రెక్కలుకూడ స్వల్పముగా కదల్పవలెను. తిరుగ ఈల వేయగానే బాలురులేచి వృత్తాకారములో నిలబడవలెను.

## 4 సైకిలు త్రొక్కుట

బాలురు వృత్తాకారములో నుండి ఈల వేయగానే చేతులను ముందునకుచాచి, వ్రేళ్ళను



ముడిచి యుంచవలెను. సైకిలు త్రొక్కు రీతిగా మోకాళ్ళను పైకి యెత్తి దించుచు ముందునకు పోవుచు మధ్య మధ్య గంట కొట్టునట్లు బొటన వ్రేలును కదల్చుచు, నోటితో 'టింగు' 'టింగు'

అను శబ్దమును చేయవలెను. బాలురు ఎదుటి వైపునకే చూచుచుండవలెను. చేతులను మొదట ఏరీతిగా యుంచితిరో అట్లే యుంచవలెను. తిరుగ ఈల వేయగానే వృత్తములో యథా ప్రకారముగా నిలువవలెను.

## ముక్కు—తాకుడు



బాలురలో నొకని కోతిగా నియమించవలెను. తక్కిన బాలురు వారి నియమిత స్థలములో పరుగెత్తుచు, కోతి వారిని తాకుటకు వచ్చినప్పుడు కాలిని పైకి యెత్తి, దాని క్రిందనుండి చేయిపెట్టి వంగి ముక్కును పట్టుకొనవలెను. అట్లు చేయని యడల ఆ బాలుడు కోతి తాకుటవలన, కోతి యగును. ఇది వరలో కోతిగా నున్న బాలుడు బాలురతో కలసి పోవును. అట్లు కోతి యైన వానికి 1 లేక 2 గుంజీలు తీయించి శిక్ష విధింప వలెను.

(ఒచ్చే నెల మిఠాయి సంచికలో ఇంకా కొన్ని ఆటలు వుంటాయి.)



తాబేలు పాపయ్య

చిలుకవచ్చి "అక్కా! రాజకుమారునికోసం నేను వెదకుతునే యున్నాను. అతని గుర్రంమాత్రం రతనలోయవద్ద మర్రిచెట్టుక్రింద నాకు కనిపించింది. దానిభాషలో నేను దానితో మాట్లాడాను. రాజకుమారుని సంగతి తనకు తెలియదట. దానిని అక్కడే అతడు విడిచిపెట్టి యింకా ఉత్తరానికే పోయాడట. ఆ గుర్రం మాత్రం అతడు వచ్చేవరకూ అక్కడనే యుంటుందట. కాని కదలదట అని చెప్పింది విచారంతో. ఇందుబాల కొంత సంతోషించి అతడక్కడే ఆ చుట్టుపట్ల ఉంటాడు. నేనుమగవేషంలో పోయి అతన్ని తీసుక వస్తాను. ఒక గంటలో తిరిగి వస్తాను అని తన మనస్సులో అనుకుంది. వేషం




మార్చుకుంటూ యుండగా కుడి కన్ను అదరింది. ఐనా లక్ష్యపెట్టకుండా చిలుకతోనైనా చెప్పకుండా తనగుర్రంపై బయలు దేరింది.

త్రోవలోనే ఆమెను కొంతమంది రౌతులు పట్టుకున్నారు. వారు మారు వేషాలతో తిరుగుతున్న మదనమోహానుని భటులు. వారామెను బంధించుకొని తమ రాజ్యానికి దారితీశారు!

(తరువాత కథ వచ్చేనెల మిఠాయిబాలలో చదవండి.)

అన్ని శాస్త్రాలలోనూ విద్యల్లోనూ ఆరితేరినవాడైనాడు.

బాలయ్యా! సరిగ్గా ఈకాలానికే చందనావతికి పొలిమేరలో ఒక తురుష్క రాజ్యముండేది. ఆరాజ్యాన్ని రహీమ్‌ఖాన్ అనే సుల్తాన్ పరిపాలిస్తూండేవాడు. ఈసుల్తాన్‌కు హిందువులన్నా, హిందురాజులన్నా బలే అసహ్యం. అదీగాక వాళ్లమీద శత్రుత్వం సాదించటానికి తనదగ్గర ఓ పెద్ద బందిపోటు దొంగలగుంపును అట్టే పెట్టుకున్నాడు. ఈ దొంగలగుంపు సాయంతో రాత్రికి రాత్రి తనశత్రురాజ్యాలపై బడటం దొరికి నంతమటుకు "కైమా" చేసి, పట్నాలుతగలపెట్టించేసి, బోలెడు ధనధాన్యాలు దోచుకుపోతుండేవాడు.



అయితే, చందనావతీరాజ్యాన్ని దోచుకుపోదా మనుకున్నాడు. కాని అదృష్టాన్న, చందనావతీ వాళ్లు పొలిమేరలలో నాల్గు పెద్ద పర్వతా లుండటంవల్ల రహీమ్‌ఖాన్ ఆటలు సాగలేదు. అయినా సమయంవస్తే, చందనావతిపై బడటానికి సిద్ధంగావున్నాడు.

ఇవతల శ్రీముఖుడుకూడా మంచి జాగ్రత్తలో వున్నాడు. తనరాజ్యానికీ, తురుష్క రాజ్యానికి తూర్పుదిక్కుగా వున్న పర్వతంలో ఒక కనుమ దారి వుండేది. ఈసంగతి రహీమ్‌ఖాన్‌కు తెలియనప్పటికీ, ఎందుకైనా మంచిదని మాంచి దిట్టమైన సైనికులను కాపలా వేయించి వుంచాడు. రాత్రింపగల్లు ఆవీరసైనికులతి మెలకువతో ఆ కనుమ దారి కాపాడ్తూన్నారు. ఇదిలా వుండగా, రహీమ్ రాజ్యంలో బలే విశేషం జరిగింది. అదేమిటంటావేమో! రహీమ్‌ఖాన్ ఆ స్థానంలో - ఓ ముసాలి ఫకీర్ రహీమ్ తాత తండ్రుల

చేశారంటూ వగవసాగాడు. దుర్మార్గుడైన రహీమ్‌కుకూడా కళ్లు చెమ్మగిలినై. తనెంతపని చేసినా తనయందు చివరిదాకా ప్రేమ చూపించినా ఫకీర్ స్థితిచూచి, హృదయం కరిగి అతని మీదపడి ఏడవటం మొదలెట్టాడు. ఫకీర్ మాత్రం, శ్రీవత్సుడిచేయి, రహీమ్‌చేయి కలిపిపట్టుకొని, తన హృదయంమీద నుంచుకొని, "నాయనలారా! హిందూ, తురుష్కులుకలిసి, సోదరభావంతోవుంటేనే దేశకళ్యాణం" అంటూ ప్రాణంవిడ్చాడు. ఫకీర్ పోయినమరుక్షణంనుంచి, రహీమ్ బుద్ధిమారిపోయింది. అతను వెంటనే యుద్ధం




ఆపుచేయించి తన రాజ్యానికి మరలిపోయాడు. అప్పట్నుంచీ,ఒక చందనావతి రాజ్యంలోనేకాక, అన్ని హిందూ రాజ్యాల్లోనూ ఐకమత్యంగా వున్నాడు. ఇంతటికీ మూలకారణుడైన ఫకీర్ జ్ఞాపకార్థం, ఇప్పుడు మనం చూస్తూన్న ఈస్థూపం కట్టించాడు. తెల్సిందా బాలయ్యా, అని తాతయ్య మరీలాఅన్నాడు:

"అన్నట్టు బాలయ్యా! వచ్చే మజిలీలో నీ పుట్టినరోజు వస్తూంది. అప్పుడుఇంకా బలేసంగతులు చెప్పుకుందాంలే. మరిలే" అంటే బాలయ్య ఉషారుగా లేచి, తాతయ్యోయ్ బలేసంగతులు కన్పిస్తూన్నాయ్. మన అదృష్టం అంటూ మూటాముల్లె పట్టుకుని, చంకలెగరేస్తో తాతయ్య ననుసరిస్తూన్నాడు. వచ్చేమజిలీలో మరో మంచిసంగతి చెప్తా—వేం!!

# ఎద్దుకు పై పండ్లు-?

రచన : శ్రీపాద వెంకన్న

ఒక నాడు నేను మా బాలా అలా షికారు కని బయలు దేరాం. దారిలో ఒక ఎద్దు కన బడింది. "బాలా! ఎద్దుకి పై పళ్లు వుండవు తెలుసా? అని నేను గొప్పగా చెప్పాను.

బాల నేను చెప్పినది విని, కొంచెం సేపు ఆలోచించి ఇలా అంది: "కావాలంటే నేను ఎద్దుకి పై పండ్లు చూపుతా చూస్తావా?"

ఎద్దుకి పై పండ్లు లేవని నాకు బాగా తెలుసును. బాల, ఎద్దుకి పై పండ్లు చూపుతానని అంది.

"ఏదీ చూపించు పందెం" అన్నాను నేను.

ఇద్దరం ఎద్దుదగ్గరికి వెళ్లి చూస్తే పై పండ్లు లేవు. "చూశావా? నేను చెప్పింది నిజమేనా?" అని అన్నాను. ఇంతలో బాల, ఏం చేసిందో తెలుసా? తననోరు "ఈ" అని విప్పి తన పై పళ్లు ఎద్దుకి చూపడం ఆరంభించింది. "ఇదేమిటీ ఈ వికారం!" అని నేనన్నాను.

"ఎద్దుకి పై పండ్లు చూపుతానన్నానుగా! ఇదుగో పై పండ్లు చూపించాను. ఏం?" అంది బాల, యుక్తిగా!



వృ. ష. భా పిలకాచార్యులు

# పేరులో ఏముంది?

కొందరు దేముళ్ల పేర్లు, కొందరు దేశవీరుల పేర్లు, నాయకుల పేర్లు పెట్టుకుంటారు. కాని, వాళ్లు చేసేపనులు ఆ పేరుకి తగినట్టు వుండవు. పేరులో ఏముందీ? గుణం మంచిదై వుండాలి. ఏం?




---

ప్రతి ఇంట్లోను వుండవలసిన గాంధీ జీవితబొమ్మల పుస్తకం




క్రౌను $\frac{1}{4}$ సైజు-125 పేజీలు-180 బొమ్మలు :

వెల (అట్టబోర్డు అట్ట) రూ 3-8-0; గట్టిఅట్ట రూ 4-0-0

దొరకు చోటు : జాతీయ జ్ఞానమందిరము, 5-ఎ, మోబరీస్ రోడ్డు

రాయపేట, మదరాసు 14.

# ఆంధ్రభాషకు అవసరమైనవి

## సమాసాలంకారఛందోదర్పణం

హైస్కూలు విద్యార్థులకు అత్యావసరము. కవిత్వము నేర్చుకొనగోరువారికి కరదీపికవంటిది. 3వ ముద్రణ

గ్లేజు కాగితం వెల 1-0-0

## ఆంధ్రనామ సంగ్రహము

ఆంధ్రపదజాలమును తెలుపు నిఘంటువు. ఇందు ప్రకృతులు, వ్యాకరణాంశములు చేర్చబడినవి.

గ్లేజు కాగితం 136 పుటలు వెల 0-12-0

## నీతిచంద్రిక

మదరాసు T B C వారిచే అంగీకరింపబడినది. నీతిని బోధించు కథలనేకములు కలవు.

గ్లేజు కాగితం 144 పుటలు వెల 0-12-0

## అమరకోశము

మూడు కాండలు, మూలము ను ముత్యములవంటి పెద్దఅక్షరములలో ముచ్చటగా ముద్రించబడినది.

గ్లేజు కాగితం 148 పుటలు వెల 1-4-0

రాయలఆంగ్లో-తెలుగు ప్రైమరు 0 6 0

రాయలహిందీ-తెలుగు ప్రైమరు 0 6 0

ఆకటిచిచ్చు (ఖండ కావ్యము) 0-8-0

వివరములకు :

## రాయలు అండుకో;

పబ్లిషర్సు :: కడప.


# బాలలూ — సినిమాలు

## మదాలస

"ఇది 'బాలరాజు' కన్నా బాగులేదు. దబ్బా పిక్చరు. హాస్యము చేసినచండికా, సదాశివ బ్రహ్మం మాత్రం బాగుగా నటించారు. అంజలీదేవి డాన్సు బాగుంది."

పక్కి హరనాథ్ పట్నాయిక్ (వాల్తేరు)

"మదాలసలో నటులు పారంబట్టి పెట్టి వప్పచెప్పినట్లుగా మాట్లాడారు."

వి. ఆర్. (బెజవాడ)

## బాలరాజు

"ఈచిత్రం మావూళ్లో రాణించింది. నేను రెండుసార్లు చూచాను."

ఈ. యం. నరసయ్య (బళ్లారి)

## మాయరంభ

శ్రీ వరలక్ష్మి ఫిలిమ్సువారు ఆరవంలో మాయరంభ అనేఫిలిం తీస్తున్నారు. ప్రారంభపూజ జూను 16 వ తేదీని జరిగింది. ఈ చిత్రంలో చాలా మంచి పాటలు వుంటాయని తెలుస్తోంది. శ్రీ జగన్నాథ్ గారు డైరెక్టు చేస్తున్నారు.

## భక్తజన

రాగిణీ ఫిలింసువారి భక్తజన ఫిలింను ఈమధ్యనే పత్రికలవారికి చూపించారు. ఫిలిం అరవభాషలో తీసినా, కథఅందరికీ బోధపడింది. పాటలు బాగున్నాయి. ఇందులో శాంతకుమారి, నాగయ్య, బేబీ కృష్ణవేణి బాగానటించారు.

